


# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 29 అక్టోబరు 2021 సంపుటి : 03 సంచిక : 75 పేజీలు : 4 వెల : రూ 3-00


# సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో ఒప్పందం



అమరావతి అక్టోబర్ 28 ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం సీఎం జగన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అసెంబ్లీ సమావేశాలపై కూడా నిర్ణయం తీసుకున్నారు. సమావేశం అనంతరం కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను మంత్రి పేర్ని నాని మీడియాకు వివరించారు. ఆన్‌లైన్‌లో టికెట్ల విక్రయాలకు వీలుగా సినిమాటోగ్రఫీ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు.రైతులకు 9 గంటల పగటిపూట ఉచిత విద్యుత్ అందించేందుకు సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో ఒప్పందానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే యూనిట్‌కు రూ. 2.49 చొప్పున ఏడాదికి 17 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ కొనుగోలు ప్రతిపాదనకు ఆమోద ముద్రవేసింది. 2021 జనాభా గణనలో బీసీ జనాభాను కులాల వారీగా గణించాలని కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేసే ప్రతిపాదనకు, అగ్రవర్ణాల సంక్షేమం కోసం ప్రత్యేక శాఖ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం చెప్పింది.కొత్తగా జైన్ కార్పొరేషన్, సిక్కు కార్పొరేషన్ ఏర్పాటుకు,

### అగ్రవర్ణాల సంక్షేమం కోసం ప్రత్యేక శాఖ సినిమాటోగ్రఫీ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు మంత్రివర్గం ఆమోదం



వైద్య, ఆరోగ్యశాఖలో భారీగా ఉద్యోగాల భర్తీకి కేబినెట్ ఆమోదం వేసింది. రాష్ట్రంలో ఐదు చోట్ల సెవన్ స్టార్ పర్యాటక రిసార్ట్‌ల ఏర్పాటు కోసం భూముల కేటాయింపునకు, పీపీపీ విధానంలో శిల్పారామం అభివృద్ధికి, విశాఖలో తాజ్ వరుణ్ బీచ్ ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం తెలిపిందిన మంత్రి నాని తెలిపారు.జయలక్ష్మీ నరసింహ శాస్త్రి గుండ్లూరు ట్రస్ట్‌కు, అనంతపురం జిల్లా బొమ్మేపర్తిలో 17.49 ఎకరాల కేటాయింపునకు, శ్రీశారదా పీఠానికి కొత్త వలసలో 15 ఎకరాల కేటాయింపునకు, విజయవాడలో జేఎన్‌టీయూ కాకినాడ-గుజరాడ వర్సిటీకి కేబినెట్ ఆమోదం తెలిపినట్లు మంత్రి వివరించారు.

# అత్యుత్తమ పరిశోధనలకు బహుముఖ వ్యూహాలతో ముందుకెళ్లాలి

### ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు

గోవా అక్టోబర్ 28 అత్యుత్తమ పరిశోధన ఫలితాలు సాధించేందుకు ఉన్నతవిద్యలో బహుముఖ వ్యూహాలతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉన్నదని ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ఇందుకోసం విద్యార్థులు కొన్ని విషయాలను నిర్బంధంగా నేర్చుకునేలా ఒత్తిడి చేయడం కంటే, నచ్చిన విషయాలను ఎంచుకుని వాటిలో మరింత ప్రగతి సాధించేందుకు ప్రోత్సహించే వాతావరణాన్ని కల్పించాల్సిన అవసరం ఉన్నదని సూచించారు. గోవా పనజీలో సంత్ సోహిరోబనాత్ ఆంబియే ప్రభుత్వ కళాశాల భవనం నూతన ప్రాంగణాన్ని గురువారం ఉపరాష్ట్రపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారతదేశాన్ని నిలబెట్టే దిశగా 'వాణిజ్యం' కీలకమైన అంశమని వెంకయ్యనాయుడు చెప్పారు. ఈ-కామర్స్ రంగంలో గణనీయమైన మార్పులు కనబడుతున్నాయని, ఈ దిశగా మరిన్ని మార్పులకు ఉన్నత విద్యాసంస్థలు ముందడుగేయాలని సూచించారు. ఐటీ రంగంలో పురోగతికి అత్యంత ఆధునిక సాంకేతిక పరికరాలు ఎంతముఖ్యమో,



ప్రకృతి పరిరక్షణలో భాగంగా సీతాకోక చిలుకలతో కూడిన ఓ ఉద్యానవాన్ని ఏర్పాటుచేయడం కూడా అంతే ప్రాధాన్యతాంశమన్నారు.కార్యక్రమం ప్రారంభంలో గోవాలోని సంప్రదాయ సంగీత కళాకారులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమం ఎంతో ఆకట్టుకున్నది. కళాకారులను ప్రత్యేకంగా స్టేజి మీదకు పిలిపించి వారిని వెంకయ్యనాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో గోవా గవర్నర్ పీఎస్ శ్రీధరన్ పిళ్ళై, ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్, కేంద్రమంత్రి శ్రీపాద్ నాయక్, గోవా ఉపముఖ్యమంత్రి బాబు అసగావ్‌కర్, గోవా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరిమళ్ రాయ్, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏపీలో కొత్తగా 381 కరోనా కేసులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా కేసులు క్రమంగా తగ్గుముఖం



పడుతున్నాయి. గడిచిన 24 గంటల్లో ఏపీలో 38,896 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 381 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. గత 24 గంటలలో కరోనా ఒక్కరు మృత్యువాతపడ్డారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 14,365 కు చేరింది. గత 24 గంటల్లో 414 మంది కోవిడ్ నుంచి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అవ్వగా, ఇప్పటివరకు 20,46,127 మంది ఏపీలో డిశ్చార్జ్ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ గురువారం కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ఏపీలో ప్రస్తుతం 4743 కరోనా కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. దీంతో రాష్ట్రంలో పాజిటివ్ కేసుల సంఖ్య 20,65,235 కు చేరింది. ఏపీలో ఇప్పటి వరకు 2,94,04,281 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

# అలా చేస్తే భారత్-ఆసియాన్ బంధం మరింత బలపడుతుంది : మోదీ



న్యూఢిల్లీ : ఆగ్నేయాసియా దేశాల సమైక్యత భారత దేశానికి చాలా ముఖ్యమైనదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఇండియా-ఆసియాన్ సదస్సులో గురువారం ఆయన మాట్లాడుతూ, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో పరస్పర సహకారానికి భారత్, ఆసియాన్ దృక్పథాలు నిబంధనావళిగా ఉపయోగపడతాయన్నారు. భారత్-ఆసియాన్ (ఆగ్నేయాసియా దేశాల సంఘం) సదస్సు వర్చువల్ విధానంలో జరిగింది. ఇండో-పసిఫిక్ రీజియన్‌లో భారత్, ఆసియాన్ ఆలోచనలు వాటి ఉమ్మడి దార్శనికత, పరస్పర సహకారాలకు నిబంధనావళిగా ఉపయోగపడతాయన్నారు. ఇండో-పసిఫిక్ మహాసముద్రాల విషయంలో భారత దేశ వైఖరి, ఆసియాన్ దేశాల దృక్పథం చాలా ముఖ్యమైనవని తెలిపారు. ఇండియా-ఆసియన్ భాగస్వామ్యానికి 2022తో 30 ఏళ్ళు పూర్తవుతుందని చెప్పారు. ఈ ముఖ్యమైన మైలురాయిని ఆసియాన్-భారత్ స్నేహ సంవత్సరంగా జరుపుకుందామని చెప్పారు. కోవిడ్ మహమ్మారి సమయంలో పరస్పర సహకారం భారత్-ఆసియాన్ సంబంధాలను భవిష్యత్తులో మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు.

# సరికొత్త టెక్నాలజీతో చరిత్రలో తొలిసారిగా చౌకగా మంచి నీటి సరఫరా

### మరో వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టిన ఐ.టీ శాఖ మంత్రి మేకపాటి
### ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మినిస్టర్ ఇలాకాలో ప్రతి ఇంటికి నేరుగా రక్షిత మంచినీరు
### పెన్నా నది నుంచి ప్రత్యేక పైప్ లైన్ ద్వారా శుద్ధి చేసిన నీరందించేలా ఏర్పాట్లు
### అభివృద్ధికి చిరునామాగా మారుతోన్న ఆత్మకూరు
### అదానీ ఫౌండేషన్ సహకారంతో అమలు చేసే ఆర్వో వాటర్ ప్లాంట్
### అక్టోబర్ 30న లాంచ్
### పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి



అమరావతి, అక్టోబర్, 28: సరికొత్త టెక్నాలజీతో మెట్టప్రాంతమైన ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు సురక్షిత మంచినీటిని చౌకగా సరఫరా చేసే దిశగా మంత్రి మేకపాటి అడుగులు వేస్తున్నారు. అదానీ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఆర్వో ప్లాంట్ ను అక్టోబర్ 30న ఆత్మకూరులో ప్రారంభించనున్నారు. ఇప్పటి వరకూ ఎక్కడా లేని విధంగా తొలిసారిగా మంత్రి మేకపాటి సొంత నియోజకవర్గంలోని ఆత్మకూరులో శుద్ధి చేసిన నీటిని కోరుకున్నవారి ఇంటికే నేరుగా సరఫరా చేసేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి. అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమలు కానున్న ఆర్వో వాటర్ డైరెక్ట్ టు హోమ్ కార్యక్రమం ఆత్మకూరులో ప్రారంభించిన అనంతరం నియోజకవర్గం, రాష్ట్ర వ్యాప్తంగా కూడా చేపట్టనున్నట్లు మంత్రి మేకపాటి వెల్లడించారు. పెన్నా నది నుండి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పైప్ లైన్ ద్వారా నీటిని ఆర్వో ప్లాంట్ వద్దకు తీసుకువచ్చి అక్కడ ప్యూరిఫై చేసి.. పట్టణ ప్రజలు కోరుకున్న ఇంటికి ఈ పైపులు అమరుస్తారు. ముందుగానే డబ్బు చెల్లించి నీటిని పొందే ఈ ప్రాజెక్టులో 20 లీటర్ల నీటిని కేవలం రూ.5 అందించనున్నట్లు మంత్రి మేకపాటి స్పష్టం చేశారు. సెల్ ఫోన్ రీఛార్జ్ తరహాలో ముందుగా డబ్బు చెల్లించడం (ప్రీ పెయిడ్ కార్డు) నీటిని పొందవలసి ఉంటుందని పేర్కొన్నారు.అత్యాధునిక హంగులతో ఆత్మకూరు బస్ స్టాండ్ : పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటిపరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి కృషితో ఆత్మకూరు బస్టాండ్ రూపురేఖలు మారనున్నాయి. ఏషియన్ పెయింట్స్ లిమిటెడ్ పరిశ్రమ అందించే కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సామాజిక బాధ్యత) నిధుల ద్వారా బస్ స్టాండ్ ని అభివద్ధి చేయనున్నట్లు మంత్రి మేకపాటి వెల్లడించారు. రూ. 1.5 కోట్ల సీఎస్ఆర్ నిధులతో బస్ స్టాండ్ సహా చుట్టు పక్కల చిరు వ్యాపారులకు దుకాణాలు కూడా నిర్మించనున్నారు. ఇప్పటికే పనులు మొదలైన బస్ స్టాండ్ ను అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబుకు మంత్రి మేకపాటి ఆదేశించారు. వేగవంతంగా నిర్మాణ పనులు పూర్తి చేసి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని మంత్రి స్పష్టం చేశారు.

# ఏపీ గవర్నర్‌ను కలిసిన సీఎం వైఎస్ జగన్ దంపతులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దంపతులు గురువారం.. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. నవంబర్ 1న జరిగే వైఎస్ఆర్ లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డుల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా సీఎం వైఎస్ జగన్ గవర్నర్‌ను ఆహ్వానించారు.



# స్వామిజీల పీఠాలకు భూములు ఇస్తే తప్పేంటి?: మంత్రి వెల్లంపల్లి

### మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్

అమరావతి: శారదా పీఠంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ధర్మాన్ని కాపాడే పీఠం అడిగినప్పుడు స్థలం ఇవ్వడంలో తప్పేంటని టీడీపీ నేతలను ప్రశ్నించారు. గతంలో వైఎస్సార్, చంద్రబాబు ప్రభుత్వాలలో కూడా భూములు ఇచ్చారని గుర్తు చేశారు.కొన్నెళ్ల క్రితం చిన్నజీయర్ సంస్థ కి భూములు కేటాయించాం.. ఇప్పుడు శారదా పీఠంతో పాటు గణపతి సచ్చిదానంద స్వామి ట్రస్ట్ కి కూడా ఇస్తున్నామని తెలిపారు. కాగా, చంద్రబాబు హయాంలో మాత్రం.. రాయపాటి, నారా లోకేష్ లకు అప్పనంగా భూములు ఇచ్చారని మంత్రి వెల్లంపల్లి విమర్శించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ధర్మం కాపాడే పీఠానికి భూములు ఇస్తుంటే టీడీపీ నేతలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి వెల్లంపల్లి పేర్కొన్నారు. ఆంధ్రజ్యోతి మీడియా హిందువుల మనోభావాలు దెబ్బతీస్తోందని అన్నారు. ఇలానే వ్యవహరిస్తే హిందువులు ఆంధ్రజ్యోతి ని బహిష్కరిస్తారని మంత్రి వెల్లంపల్లి అన్నారు.

# అమ్మఒడి పథకానికి 75 శాతం హాజరు తప్పనిసరి: పేర్ని నాని

అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో గురువారం ఏర్పాటుచేసిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ భేటీలో పలు కీలక బిల్లులకు ఆమోదం తెలిపారు. సమావేశం అనంతరం మంత్రి పేర్ని నాని మీడియాతో మాట్లాడారు. అమ్మఒడి పథకానికి 75 శాతం హాజరు తప్పనిసరి అన్నారు. దీనిపై విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయించారు. అర్హత ఉన్నవారందరికీ సంక్షేమపథకాలు అందిస్తాం అని తెలిపారు. అంతేకాక బీసీ జనగణన చేసేలా అసెంబ్లీలో తీర్మానానికి కేబినెట్ ఆమోదం తెలిపామన్నారు. ఈ తీర్మానాన్ని కేంద్రానికి పంపాలని నిర్ణయించామన్నారు. 1947 తర్వాత కుల ప్రాతిపదికన జనగణన జరగలేదు అని మంత్రి పేర్ని నాని తెలిపారు.

కేబినెట్‌లో భేటీలో ఆమోదించిన పలు అంశాలు..

అమ్మఒడి పథకానికి అర్హత ఉన్న వారందరికీ జూన్, డిసెంబర్‌లో అర్జీకి అవకాశం కల్పిస్తాం. వైద్య, విద్య, కుటుంబ సంక్షేమశాఖలో ఉద్యోగాలకు ఆమోదంకొత్తగా 1,285 ఉద్యోగాల భర్తీకి కేబినెట్ అంగీకారం.560 అర్బన్ హెల్త్ క్లినిక్స్‌లో ఫార్మాసిస్టుల పోస్టుల



భర్తీకి ఆమోదం.వైద్య కళాశాలల్లో 2,190 ఉద్యోగాల భర్తీకి ఆమోదం.ఇప్పటి వరకు మొత్తం 4,035 కొత్త ఉద్యోగాల భర్తీకి ఆమోదం

# సంపాదకీయం

శుక్రవారం 29 అక్టోబరు 2021

## కశ్మీరీయులకు భరోసా

కేంద్ర హోం మంత్రి అమిత్‌షా మూడు రోజుల పర్యటన జమ్మూ కాశ్మీర్‌లో పెరుగుతున్న రక్తపాతాన్ని ఆపడానికి గానీ, కాశ్మీరీ ప్రజల భద్రతకు కల్పించే ప్రయత్నం జరిగింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం పుల్వామా చేరుకున్నారు. అక్కడ సీఆర్పీఎఫ్ క్యాంపులో సైనికులతో సమావేశమయ్యారు. 2019లో ఉగ్రవాదుల దాడిలో వీరమరణం పొందిన సీఆర్పీఎఫ్ జవాన్లకు నివాళులు అర్పించి, ఈ లెత్‌పోరా అమరవీరుల స్మారక చిహ్నంలో సీఆర్‌పీఎఫ్ జవాన్లతో కలిసి రాత్రి గడిపారు. హోంమంత్రి అమిత్ షా సోమవారం రాత్రి పుల్వామాలోని సీఆర్పీఎఫ్ క్యాంపులోనే బస చేశారు ఈ సందర్భంగా సైనికుల ఉత్సాహం ఉరకలెత్తింది. ఫిబ్రవరి 14, 2019న పుల్వామాలోని సీఆర్పీఎఫ్ శిబిరంపై తీవ్రవాద దాడి జరిగింది. ఆ దాడిలో 40 మంది సైనికులు అమరులయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత పాకిస్థాన్‌లోని బాలాకోట్‌లో భారత్ వైమానిక దాడులు నిర్వహించి పలు ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. పుల్వామా పర్యటనకు ముందు హోంమంత్రి అమిత్ షా శ్రీనగర్‌లోని దాల్ సరస్సు చేరుకున్నారు. ఇక్కడ క్రూయిజ్ ఎక్కి కలర్‌ఫుల్ ప్రోగ్రామ్‌ను ఆస్వాదించారు. ఉగ్రవాదుల భయంతో ఈమధ్య ఇక్కడ విహార యాత్రలు సాగడం లేదు. అందమైన ఆ ప్రదేశంలో మన దేశ హోంమంత్రి క్రూయిజ్ ఎక్కారు. ఇది చాలా ముఖ్యమైన చర్యగా చెప్పొచ్చు. ఎందుకంటే గత కొద్ది రోజులుగా ఉగ్రవాదులు అక్కడ చీకటి అధ్యాయాన్ని ప్రారంభించే కుట్రకు సిద్ధం అయ్యారు. అమిత్ షా పర్యటనతో ఆ కుట్ర భగ్నం అయినట్టే. స్థానికులకు, పర్యాటకులకు ఆత్మవిశ్వాసాన్నిచ్చింది ఈ పర్యటన. జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా కూడా హోంమంత్రితో పాటు హాజరయ్యారు. దాదాపు 45 నిమిషాల పాటు ఇక్కడ జరిగిన బోట్ ఫెస్టివల్‌ను అమిత్ షా ఆస్వాదించారు. ఈ పర్యటన ద్వారా కాశ్మీర్‌ను మార్చాలనే సందేశాన్ని దేశవ్యాప్తంగా పంపారు అమిత్ షా. నిజానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడులకు గురవుతోంది. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద మంటతో కాలిపోతోంది. కానీ ఇప్పుడు జమ్మూ, కాశ్మీర్ పురోగతి యొక్క కథను చెబుతోంది. భారీగా భద్రతా బలగాల మోహరింపు, అరెస్టులు, నిర్బంధాల నడుమ అమిత్‌షా చేపట్టిన పర్యటన బిజెపి మతతత్వ ఎజెండాను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా సాగింది. ఆర్టికల్ 370, 35 (ఎ) రద్దు, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాన్ని రెండు ముక్కలుగా విభజించిన తరువాత మొదటి సారి ఈ ప్రాంతంలో పర్యటనకు వచ్చిన కేంద్ర హోం మంత్రి ఉగ్రవాదుల హింస, మిలిటరీ దాడులతో నలిగిపోతున్న కాశ్మీరీయులకు సాంత్వన చేకూర్చే ఎలాంటి ప్రయత్నమూ చేయలేదు. పైగా విఫలమైన ఉక్కు పిడికిలి వ్యూహాన్ని మరింత గట్టిగా పునరుద్ఘాటించారు. కాశ్మీర్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని రద్దు చేసి, రాష్ట్ర హోదాను, ప్రత్యేక స్వయంప్రతిపత్తిని తొలగించి రెండు సంవత్సరాలైంది. ఈ కాలంలో జమ్మూ కాశ్మీర్‌ను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెద్ద బందిఖానాగా మార్చేసింది. ప్రశ్నించేవారిని జైళ్లలో కుక్కడం, రాజకీయ పార్టీల నాయకులను నెలల తరబడి గృహనిర్బంధంలో ఉంచడం, ఫోన్, ఇంటర్నెట్ సేవలను సైతం నిలిపివేయడం వంటి క్రూరమైన అణచివేత చర్యలకు పాల్పడింది. కాశ్మీరియత్‌ను ఒక పథకం ప్రకారం నాశనం చేసింది. తద్వారా కాశ్మీర్ లోయలో మెజార్టీగా ఉన్న ముస్లింలను పరాయీకరణవైపు నెట్టింది. ఇవన్నీ కాశ్మీర్‌లో ఉగ్రవాదం పెరగడానికి హేతువులయ్యాయి. మతం పేరుతో విభజన తీసుకొచ్చి, ముస్లింలను అణచివేసే చర్యలకు హిందూత్వ శక్తులు ఒక వైపు ప్రయత్నిస్తుంటే, మరో వైపు ఉగ్రవాద గ్రూపులు మైనార్టీలను, కాశ్మీరీ యేతరులను లక్ష్యంగా చేసుకుని హత్యలకు తెగబడుతున్నాయి. ఇంకో వైపు ఉగ్రవాదాన్ని అణచివేసే పేరుతో కేంద్రం కాశ్మీరీ పౌరుల ప్రజాతంత్ర హక్కులను, మీడియా స్వేచ్ఛను కబళించేందుకు తెగబడింది. ఈ ముప్పేట దాడిలో అమాయక పౌరులే సమిధలుగా మారారు. 1990ల నాటి భయానక పరిస్థితిని ఇవి గుర్తుకు తెస్తున్నాయి. పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేశాక ఉగ్రవాద హింస గణనీయంగా తగ్గిందని హోం మంత్రి ప్రకటించడం ప్రజలతో క్రూర పరిహాసమాడడమే. ఒక్క అక్టోబరులోనే 11 మంది అమాయక పౌరులు ఊచకోతకు గురైతే హింస తగ్గిందని చెప్పడం మంత్రి తెంపరితనాన్ని తెలియజేస్తోంది. ఉగ్రవాదాన్ని మిలిటరీతో అణచివేస్తామని అమిత్‌షా ఎప్పటిలానే వినిపించారు. ప్రజల భాగస్వామ్యం, మద్దతు లేకుండా ఉగ్రవాదంపై పోరాటం విజయం సాధించిన దాఖలాలు ప్రపంచంలో ఎక్కడా కానరావు. జమ్మూ కాశ్మీర్‌లో ఉన్న ప్రత్యేక పరిస్థితుల్లో ఇది మరింత కష్టతరం, క్లిష్టతరం. ఉగ్రవాదంపై పోరాడేందుకు మొట్టమొదట చేయాల్సింది స్థానికుల విశ్వాసాన్ని చూరగొనడం. దీనిలో భాగంగా రాజకీయ ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం ఉండేలా చూడాలి. అమిత్ షా మిషన్ కాశ్మీర్‌ను మనం అర్థం చేసుకుంటే, దానికి మూడు లక్ష్యాలు ఉన్నాయి– ముందుగా, భద్రతా దళాల నైతికతను పెంచడం. రెండవది, కాశ్మీర్ యువత విశ్వాసాన్ని పొందడం..మూడవది, కొత్త జమ్మూ కాశ్మీర్‌ను నిర్మించడం. అందుకే జమ్మూకశ్మీర్‌లో శాంతి నెలకొంటుందని, భయపడవద్దని శ్రీనగర్ వేదికపై నుంచి అమిత్ షా ప్రకటించారు. లోయలో ఉగ్రవాదం తుడిచిపెట్టుకుపోతుంది. దేశ అభివృద్ధిలో జమ్మూ కాశ్మీర్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ప్రభుత్వం మారుతున్న ఆలోచనల ఫలితమే అమిత్ షా పాకిస్థాన్ సరిహద్దులో నిలబడిన సైనికుల మధ్యకు చేరుకుంది. అలాగే బంకర్‌ను పరిశీలించి, అంతర్జాతీయ సరిహద్దులోని చివరి గ్రామంలోని ప్రజలను కూడా కలిశారు. జమ్మూ కాశ్మీర్ పర్యటనలో భాగంగా రెండో రోజు అమిత్ షా మక్వాల్ సరిహద్దుకు చేరుకుని దేశ కాపలాదారులను ప్రోత్సహించారు. అంతర్జాతీయ సరిహద్దులో శత్రువుల కుట్రలను తిప్పికొట్టేందుకు మక్వాల్‌లో సిద్ధం చేసిన 5.3 కి.మీ పొడవునా స్మార్ట్ ఫెన్సింగ్‌ను పరిశీలించిన షా, సైనికుల బంకర్‌కు కూడా వెళ్లి, బంకర్ నిర్మాణం మరియు అక్కడ సైనికులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను కూడా అడిగి తెలుసుకున్నారు.

## జూనియర్ ఎన్టీఆరే బ్రహ్మాస్త్రమా..?

విజయవాడ, అక్టోబరు 28,టీడీపీ తన అమ్ములపొదిలో ఉన్న బ్రహ్మాస్త్రాన్ని బయటికి తీసుకొచ్చే సమయం ఆసన్నమైందనే టాక్ విన్పిస్తోంది. టీడీపీ ఆవిర్భవించి దాదాపు నాలుగు దశాబ్దాలు అవుతోంది. సీనియర్ ఎన్టీఆర్ హయాం నుంచి చంద్రబాబు వరకు టీడీపీ ఎన్నో అటుపోట్లను చూసింది. అధికారంలో ఉండటం ప్రతిపక్షంలోకి వెళ్లడం ఆ పార్టీకి కొత్తమే కాదు. అయినా గతంలో ఎన్నడూ లేని గడ్డు పరిస్థితులను టీడీపీ ప్రస్తుతం ఎదుర్కొంటోంది. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రాకపోతే ఆపార్టీ కనుమరుగు అవడం ఖాయమనే ప్రచారం జరుగుతోంది. ఈనేపథ్యంలో చంద్రబాబు ముందుస్తుగా అలర్ట్ అవుతున్నారు.దీనిలో భాగంగానే టీడీపీ అధినేత చంద్రబాబు ఆపార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు అన్నిరకాల వ్యూహాలు రచిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ సింగిల్ గా వెళ్లే సాహసం చేసే పరిస్థితి లేదు. దీంతో రాబోయే ఎన్నికల్లో తమతో కలిసి వచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకునేందుకు సిద్ధమనే సంకేతాలను ఆయన పంపుతున్నారు. ముఖ్యంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను తమతో కలుపుకొని వెళ్లేందుకు ప్లాన్ చేస్తున్నారు. 2014 ఎన్నికల్లో జనసేన, బీజేపీ, టీడీపీ కలిసి పోటీ చేశాయి. 2019లో మాత్రం ఈ పార్టీలు వేర్వేరుగా పోటీ చేశారు. ఇదే తమను దెబ్బకొట్టిందని చంద్రబాబు భావిస్తున్నారు.సీఎం జగన్మోహన్ రెడ్డి వ్యూహాల ముందు చంద్రబాబు బలం సరిపోవడం లేదు. ఈనేపథ్యంలో లోకేష్ ను తెరపైకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. అయితే గత ఎన్నికల్లో లోకేష్ స్వయంగా ఓటమి పాలవడంతో ఆ ప్రయత్నం బెడిసికొట్టింది. ప్రస్తుతం టీడీపీలో గ్లామర్ కలిగిన నేతలు కరువయ్యారు. చంద్రబాబు వియ్యంకుడు నందమూరి బాలకృష్ణ పార్టీలో ఉన్నా ఆయన ప్రభావం పార్టీపై కన్పించడం లేదు. ఆయన ఎప్పుడో ఏం మాట్లాడుతారే ఎవరికీ అర్థం కాదనే ఆపార్టీ నేతలే చెబుతూ ఉంటారు. ఈ నేపథ్యంలోనే టీడీపీకీ గత కొంతకాలంగా దూరంగా ఉంటున్న జూనియర్ ఎన్టీఆర్ ను తిరిగి పార్టీలోకి తీసుకొచ్చే ప్రయత్నం చంద్రబాబు చేస్తున్నారని టాక్ విన్పిస్తోంది. టీడీపీ ప్రస్తుతం గడ్డు పరిస్థితుల్లో ఉంది. ఈ అంశాన్ని జూనియర్ కు చంద్రబాబు వివరించే అవకాశం లేకపోలేదు. తన తాత స్థాపించిన టీడీపీ కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని జూనియర్ కు హితబోధ చేయనున్నారు. ఈ సెంటిమెంట్ వర్కౌట్ అవుతుందని చంద్రబాబు బలంగా నమ్ముతున్నారు. ఇప్పటికే చంద్రబాబు ఈవిషయంపై జూనియర్ ఎన్టీఆర్ తో ఫోన్లో సంభాషించినట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్ సైతం టీడీపీకి ప్రచారం చేసేందుకు సానుకూలంగా స్పందించినట్లు ప్రచారం జరుగుతోంది.అయితే ఎన్టీఆర్ మాత్రం ప్రస్తుతం పలు సినిమాలతో ఫుల్ బీజీగా ఉన్నారు. ఒకవేళ ఆయన టీడీపీకి ప్రచారం చేస్తే కొందరివాడిగా మిగిలే ప్రమాదం ఉంది. దీంతో ఆయన వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ప్రచారం చేస్తారా? లేదా అన్నది సందేహంగా మారింది. మరోవైపు ఎన్టీఆర్ టీడీపీ తరుపున ప్రచారం చేస్తే వైసీపీ కొంతమేర ఢిఫెన్స్ లో పడే అవకాశం ఉందని టాక్. దీంతో టీడీపీ శ్రేణుల్లో మళ్లీ జోష్ నింపేలా చంద్రబాబు జూనియర్ ను పార్టీలోని ఆహ్వానిస్తారనే టాక్ విన్పిస్తోంది. అయితే చంద్రబాబు ఆఫర్ ను జూనియర్ అంగీకరిస్తారా? లేదా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. రాజకీయంలో ఏదైనా సాధ్యమే కాబట్టి 'జూనియర్' టీడీపీ తరుపున మళ్లీ ప్రచారం చేస్తారో లేదో వేచిచూడాల్సిందే..!

## ప్రశ్నలే.. జవాబు లేవి

విజయవాడ, అక్టోబరు 28, ప్రజా సమస్యలపై చర్చించేందుకు ప్రశ్నలు వేయడం శాసనసభ్యుల హక్కు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు వివిధ శాఖల అధికారులు పూర్తి వివరాలతో సమాధానాలివ్వాల్సి ఉంటుంది. అయితే కొన్ని సంవత్సరాలుగా అధికారుల నుండి సంబంధిత సభ్యులకు జవాబులు అందడం లేదు. శాసనసభ సచివాలయం పదేపదే గుర్తు చేసినప్పటికీ అధికారుల్లో స్పందన కనిపించడం లేదు. ఇది తమ హక్కులకు భంగం కలిగించడమేనని ఎంఎల్‌ఏలు అంటున్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఇచ్చిన జవాబులే కాకుండా కొన్ని ప్రశ్నలకు రాతపూర్వకంగా సమాధానాలు ఇవ్వాల్సిఉంటుంది. ఒక్కోసారి సమయాభావంతోనో ఇతర కారణాలతోనూ సమాధానాలు ఇచ్చినట్లుగానే (డీమ్డ్ టుబి ఆన్సర్డ్) భావిస్తూనే సభను వాయిదా వేస్తుంటారు. అటువంటి సమయంలోనూ సభ్యులకు జవాబులు అందచేయాల్సిఉంటుంది. అన్‌స్టార్డ్ ప్రశ్నలు, షార్ట్ నోటీస్ ప్రశ్నలు, రూల్ 74, రూల్ 344 కింద సభ్యులు అడిగిన ప్రశ్నలకు కూడా జవాబులు రావడం లేదు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తరువాత 2019లో జరిగిన రెండో సమావేశాల నుంచి ఐదో విడత సమావేశాల వరకు మధ్యలో అనేక ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉందని శాసనసభ సచివాలయం ద్వారా తెలిసింది. ఇన్ని సంవత్సరాలుగా జవాబులు రాకపోవడాన్ని అసెంబ్లీ సచివాలయం కూడా తీవ్రంగానే భావిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా రాష్ట్ర సాధారణ పరిపాలనశాఖకు అసెంబ్లీ అధికారులు లేఖ రాశారుఇందులో భాగంగా ఎక్కువ ప్రశ్నలు మున్సిపల్, నీటిపారుదలశాఖ, పాఠశాల విద్య, రెవెన్యూ వంటి శాఖల్లోనే ఉన్నట్లు తేలింది. శాసనసభ రెండో సెషన్‌లోనే 26 ప్రశ్నలకు సమాధానాలు ఇంకా రాలేదు. మూడో సెషన్‌లో ఒక్క మున్సిపల్ శాఖ నుంచే 24 సాధారణ ప్రశ్నలకు సమాధానాలు రాలేదు. రెవెన్యూ నుంచి 12, పాఠశాల విద్య నుంచి పది, నాలుగో సెషన్‌లో అటవీశాఖ, పౌరసరఫరాల శాఖల నుంచి ఆరేసి ప్రశ్నలకు, ఇరిగేషన్‌లో పది, పట్టణాభివృద్ధిలో 12, రెవెన్యూలో 13 ప్రశ్నలకు సమాధానాలు లేకుండా పోయాయి. ఐదో సెషన్‌లో కూడా అనేక ప్రశ్నలకు సమాధానాలు రాకపోగా, ఆరో సెషన్‌లో పౌరసరఫరాల నుంచి 8, పరిశ్రమల

శాఖ నుంచి ఏడు, నీటి పారుదల శాఖ నుంచి తొమ్మిది, మున్సిపల్ శాఖ నుంచి 14, పంచాయితీరాజ్ శాఖ నుంచి తొమ్మిది, సాంఘిక సంక్షేమ శాఖ నుంచి పది ప్రశ్నలకు సమాధానాలు రాలేదు. మొత్తం ఆరు సెషన్లలో నక్షత్రేతర ప్రశ్నలు 31 ఇంకా సమాధానాలకు దూరంగా ఉన్నట్లు తెలిసింది. ఈ మొత్తం ప్రశ్నలకు సమాధానాలు పంపించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని, దీనిని అత్యవసర చర్యగా పరిగణించాలని శాసనసభ సచివాలయం కోరింది. శాసనసభలో ఎక్కువ శాతం సభ్యులు కొత్తగా ఎన్నికైన వారే ! వీరికి చర్చల్లో అవకాశం తక్కువగానే లభిస్తోంది. దీంతో నియోజకవర్గ సమస్యలను లేవనెత్తడానికి ప్రశ్నోత్తరాలనే వారు ఆశ్రయిస్తుంటారు. అక్కడ కూడా ఏళ్ల తరబడి జవాబులు రాకపోవడంతో వారు ఆవేదన వ్యక్త ం చేస్తున్నారు. . ఇదే అంశాన్ని పలువురు శాసనసభ సచివాలయం దృష్టికి కూడా తీసుకువెళ్లినట్లు సమాచారం.

## పట్టాభిపై చర్చోపచర్చలు

విజయవాడ,అక్టోబరు 28, పట్టాభి విదేశాలకు ఎందుకు వెళ్లాడు? భయపడ్డాడా? లేక రిఫ్రెష్ మెంట్ కోసం వెళ్లాడా? కానీ పట్టాభి అలాంటి వాడు కాదే. ఫైర్ ఉన్న మనిషి. అలా చెప్పాపెట్టకుండా ఎందుకు చెక్కేశాడు. ఇవీ ఇప్పుడు తెలుగుదేశం పార్టీ నేతల్లో జరుగుతున్న చర్చ. నిజానికి పట్టాభిపై తెలుగుదేశం పార్టీలో ఒక వర్గం గుర్రుగా ఉంటుంది. పట్టాభి బాడీ లాంగ్వేజీ, ఆసువుగా చేసే ఆరోపణలపై అనేక మంది సీనియర్ నేతలు అభ్యంతరం చెబుతూ వచ్చారు.కానీ చంద్రబాబు వీరిని పట్టించుకోలేదు. ఉన్న ఒక్క వాయిస్ ను ఆపేస్తే ఎలా? అని పట్టాభిని చంద్రబాబు సమర్థించుకుంటూ వచ్చారు. మొన్నా మధ్య కాకినాడ వెళ్లి పట్టాభి అక్కడి స్థానిక ఎమ్మెల్యేలపై ఆరోపణలు చేయడం, వెనువెంటనే మత్స్యకారులు ఆందోళనలకు దిగడంతో పట్టాభిపై కొందరు తూర్పుగోదావరి జిల్లా నేతలు ఫిర్యాదు చేశారు కూడా. పట్టాభి ఒకరోజు రాజమండ్రి జైలులో ఉంటే ఆ నేతలు ఎవరూ అటువైపు చూడలేదు. ఇక పట్టాభి ముఖ్యమంత్రి జగన్ అన్నారా? లేదా సజ్జల రామకృష్ణారెడ్డిని అన్నారా? అన్నది పక్కన పెడితే తాము దేవాలయంగా భావించే పార్టీ కేంద్ర కార్యాలయంలో కూర్చుని ఆ పదాన్ని ప్రయోగించడం తప్పు అని ఇప్పటికే కొందరు నేతలు చంద్రబాబు దృష్టికి తీసుకువచ్చారు. పట్టాభి ఇలా మాట్లాడుతూ పోతే జగన్ కే సానుభూతి వస్తుందని కూడా సీనియర్ నేతలు చంద్రబాబుకు చెప్పినట్లు తెలిసింది. ఇప్పుడిప్పుడే ప్రభుత్వంపై వ్యతిరేకత వస్తుందని దానిని పట్టాభి వంటి వారి వల్ల పోగొట్టుకోకూడదని చెప్పినట్లే సమాచారం.దీంతో చంద్రబాబు స్వయంగా పట్టాభిని కొన్నాళ్లు ఊళ్లు తిరిగి రావాల్సిందిగా పంపించారని పార్టీ వర్గాలు గుసగుసలాడుకుంటున్నాయి. పట్టాభి ఉంటే టెన్షన్ అనవసరంగా పెరుగుతుందని, దాని కంటే కొన్నాళ్లు అతను మౌనంగా ఉంటే మంచిదని చంద్రబాబు కూడా అభిప్రాయపడుతున్నారు. పట్టాభి అన్నది తప్పేనని తెలిసినా దానిని తప్పు అని చెప్పడానికి చంద్రబాబుకు అహం అడ్డొస్తోంది. అందుకే చంద్రబాబు పట్టాభిని కంట్రోల్ చేయాలని నిర్ణయించారు. ఆయన హర్ట్ కాకుండా ఉండేందుకు దారి ఖర్చులన్నీ ఇచ్చి చంద్రబాబే మాల్దీవులకు పంపారన్న కామెంట్స్ కూడా వినపడుతున్నాయి.

## డీఎల్ కు టీడీపీ క్లియరెన్స్

కడప, అక్టోబరు 28, డీఎల్ రవీంద్రారెడ్డి మైదుకూరులో తిరిగి యాక్టివ్ అయ్యారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని ప్రకటించిన తర్వాత మైదుకూరు పట్టణంలో ఆయన ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి. తాను ఖచ్చితంగా పోటీ చేస్తానని ప్రకటించడంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. డీఎల్ రవీంద్రరెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఆయన బీజేపీ, జనసేన వంటి పార్టీలను చూడరు.తెలుగుదేశం పార్టీ అయితే తనకు గౌరవం లభిస్తుందని డీఎల్ రవీంద్రారెడ్డి భావిస్తున్నారు. టీడీపీ కూడా డీఎల్ చేరితే కొంత ఊపు వస్తుందని భావిస్తుంది. కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ అంతంత మాత్రంగానే ఉంది. ఏ నియోజకవర్గంలోనూ సరైన నేత లేరు. దీంతో డీఎల్ రవీంద్రారెడ్డి వంటి బలమైన నేత పార్టీలో చేరితే జిల్లాలో మాత్రమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా హైప్ వస్తుందన్నది టీడీపీ నేతల అంచనాగా ఉంది.అందుకే డీఎల్ రవీంద్రారెడ్డిని టీడీపీలో చేర్చుకునేందుకు సిద్ధమయ్యారు. ఆయనకు అవసరమైతే మైదుకూరు టిక్కెట్ ను కూడా ఇచ్చేందుకు పార్టీ అధినేత చంద్రబాబు సిద్ధమయ్యారన్న టాక్ విన్పిస్తుంది. డీఎల్ రవీంద్రారెడ్డికి కూడా వేరే ఆప్షన్ లేదు. గత ఎన్నికల్లో వైసీపీకి మద్దతిచ్చినా, టీడీపీ వైపే ఆయన వెళ్లాల్సి ఉంటుంది. శెట్టిపల్లె కుటుంబాన్ని ఓడించడమే డీఎల్ రవీంద్రారెడ్డి ధ్యేయంగా పెట్టుకున్నారు. వైసీపీలో తన అనుచరులకు ఎలాంటి పదవులు దక్కకపోవడమే ఆయన అసంతృప్తికి కారణం.ఇక టీడీపీలో చేరేందుకు డీఎల్ రవీంద్రారెడ్డి మానసికంగా సిద్ధమయినట్లే కన్పిస్తుంది.

టీడీపీ నాయకత్వం కూడా పుట్టా సుధాకర్ యాదవ్ కు నచ్చ చెప్పాలని చూస్తుంది. డీఎల్ అయితే రెడ్డి సామాజికవర్గం జగన్ ను కాదని తమవైపు వచ్చిందని రాష్ట్రమంతటా కొంత అడ్వాంటేజీ వస్తుంది. దీంతో చంద్రబాబు డీఎల్ రవీంద్రారెడ్డి ని పార్టీలో చేర్చుకుని టిక్కెట్ ఇచ్చేందుకు సిద్ధమయ్యారని తెలుస్తోంది. త్వరలోనే డీఎల్ రవీంద్రారెడ్డి తాను టీడీపీలో చేరుతున్నట్లు ప్రకటన చేసే అవకాశముంది.

### పెట్రోధరలపై జాతీయస్థాయి ఉద్యమం: రామకృష్ణ

అమరావతి,అక్టోబర్28(: పెట్రోల్ డీజిల్ ధరల పెరుగుదలపై జాతీయ స్థాయిలో నిరసనలు చేస్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. ప్రతీరోజూ ధరలు పెంచుకుంటూ పోతున్నారని.. అన్ని పార్టీలు, ప్రజాసంఘాలు తమతో కలిసిరావాలని పిలుపునిచ్చారు. సామాన్యుడు మోటారు సైకిలుపై తిరిగే రోజులు పోయే పరిస్థితి వస్తోందన్నారు. కేంద్రం రేట్లు పెంచితే, రాష్ట్రం నోరు మెదపడంలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చమురు ధరల పెరుగుదలపై స్పందించాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. ఇలాగే పెంచుతూ పోతే పెట్రోలు ఇక సామాన్యుల వస్తువల జాబితాలో ఉండదన్నారు. అలాగే సరుకు రవాణా ధరలు విపరీతంగా పెరుగుతాయన్నారు.

### నీటిలో మునిగి ముగ్గురు విద్యార్థులు మృతి

కర్నూలు కర్నూలు జిల్లా నందికొట్కూరు మండలం అల్లూరు గ్రామంలో విషాదం నెలకొంది. నీటి గుంటలో పడి ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు. బుధవారం సాయంత్రం ఊరి చివర నీటి కుంట వద్ద కు ముగ్గురు విద్యార్థులు వెళ్లారు. తరువాత కనిపించలేదు. దాంతో గ్రామస్తులు అనుమానంతో నీటి గుంటలో గాలింపు చర్యలు చేపట్టారు. ముగ్గురి మృతదేహాలు లభించాయి. మృతులు మహేష్, విశాల్, శరత్ ముగ్గురు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారు. పాఠశాల ముగిసిన తర్వాత సాయంత్రం బయటికి వెళ్లారని కుటుంబ సభ్యులు అంటున్నారు.

## పెట్రోల్, డీజీల ధరలు తగ్గించాలంటూ లారీ ఓనర్ల ఆందోళన

విజయవాడ పెట్రోల్, డీజీల ధరలు తగ్గించాలంటూ లారీ ఓనర్లు ఆందోళనకు దిగారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నుల భారాలను వ్యతిరేకిస్తూ నిరసన చేపట్టారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఈశ్వరరావు మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్ లో క్రూడ్ ఆయిల్ రేట్లు తగ్గినా... పెట్రోల్, డీజిల్ ధరలు మాత్రం తగ్గడం లేదు. 109 డాలర్లు ఉన్నప్పుడు లీటర్ డీజిల్ 65 ఉంటే.. 83డాలర్లుకు తగ్గినా.. నేడు 106 రూపాయలు వసూలు చేస్తున్నారు. కేంద్రం పన్నుల రూపంలో 32రూపాయలు వసూలు చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం లీటర్ డీజిల్ కు 22.25శాతం వ్యాట్ టాక్స్ తో పాటు అదనంగా నాలుగు రూపాయలు, రోడ్ సెస్ కింద 1.22 రూపాయలు వసూలు చేస్తుంది. ఇప్పటికే రవాణా రంగం పూర్తిగా కుదేలైంది.. ఇప్పుడు రోజూ ముప్పై పైసల చొప్పున పెంచడం దారుణమని అన్నారు.కార్మికుల పొట్ట కొట్టి... కార్పోరేట్ సంస్థలకు దోచి పెట్టడం భావ్యమా. పెట్రో ఉత్పత్తుల ధరల వల్ల అన్ని రకాల నిత్యావసరాలు రెట్టింపు అయ్యాయి. జీయస్టీ పరిధిలోకి తెచ్చి అయినా.. డీజీల్, పెట్రోల్ పై పన్నుల భారాలు తగ్గించాలి. రోడ్ సెస్ లేదా టోల్ గేట్లు ఎత్తివేయాలి. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగాన్ని ఆదుకునేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వాలు స్పందించకుంటే.. మరోసారి దేశ వ్యాప్త బంద్ కు దిగుతామని అన్నారు

## రైతులకు ఈ కామర్స్

అనంతపురం, అక్టోబరు 28,టాప్ ఇ–కామర్స్ ప్లాట్‌ఫామ్ ఫ్లిప్‌కార్ట్ సంచలన నిర్ణయాన్ని తీసుకుంది. రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా కొనుగోలు చేయనుంది. పండ్లు, కూరగాయలను కొనుగోలు చేసి, వాటిని ఇ–కామర్స్ రూపంలో విక్రయించడానికి ఫ్లిప్‌కార్ట్ ముందుకొచ్చింది. అనంతపురం జిల్లాలోని పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి ఫార్మర్ ఫెడరేషన్ రైతులతో ఓ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్‌తో ఇలాంటి ఒప్పందాలను మరిన్ని కుదుర్చుకుంది ఫ్లిప్‌కార్ట్. పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు షెడ్యూల్ ఫిక్స్: మోడీ సర్కార్‌కు సవాళ్లు ఇవే బిహార్‌లోని పూర్ణియాలో గల అరణ్యాక్ అగ్రి ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్, కర్ణాటక కలబురగి జిల్లాలోని నిసర్గ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ, తమిళనాడులోని అంచెట్టి ఎఫ్‌పీసీఎల్‌తో ఈ రకమైన కాంట్రాక్ట్‌ను కుదుర్చుకుందా ఇ–కామర్స్ ప్లాట్‌ఫామ్. దీనితో పాటు ఆంధ్రప్రదేశ్ మహిళా అభివృద్ధి సొసైటీ (అప్మాస్), ఫౌండేషన్ ఆఫ్ డెవలప్‌మెంట్ ఆఫ్ రూరల్ వ్యాల్యూ చెయిన్స్ (ఎఫ్‌డీఆర్‌వీసీ), సహజ ఆహారం ప్రొడ్యూసర్ కంపెనీ (సాపో్కో), సమున్నతి, వృత్తి వంటి ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్‌లతో టైఅప్ అయింది. రైతులు పండించే పంటలకు మార్కెట్ రేటుకు అనుగుణంగా చెల్లింపులను జరిపి, వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేస్తుంది. నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను వినియోగదారులకు నేరుగా అందించడంలో భాగంగా– ఫ్లిప్‌కార్ట్ ఈ ఒప్పందాలను కుదుర్చుకుంది. ఈ ఒప్పందాలను కుదుర్చుకున్న జిల్లాల్లో ప్యాకేజింగ్, ప్రాసెసింగ్ యూనిట్లను కూడా నెలకొల్పబోతున్నామని ఫ్లిప్‌కార్ట్ తెలిపింది. ఈ యూనిట్లల్లో గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పిస్తామని స్పష్టం చేసింది. ప్యాకేజింగ్, ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పడానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి అనుమతి తీసుకుంటున్నామని పేర్కొంది. అలాగే– ప్యాకేజింగ్, ప్రాసెసింగ్‌లల్లో మహిళలకు శిక్షణ ఇవ్వడానికి టాటా ట్రస్ట్‌తో కలిసి పని చేస్తామని వెల్లడించింది. వ్యవసాయ, వ్యవసాయేతర ఉత్పత్తులకు ఆన్‌లైన్ ద్వారా మార్కెటింగ్, ఉపాధి అవకాశాలను కల్పించడం వల్ల గ్రామీణ స్థాయిలో మహిళలకు ఆర్థిక స్వావలంబనను కల్పించినట్టవుతుందని ఫ్లిప్‌కార్ట్ అభిప్రాయపడింది. ఫ్లిప్‌కార్ట్.. ఈ ఒప్పందాన్ని కుదుర్చుకోవడం పట్ల అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. వ్యవసాయ, ఉద్యానవన ఉత్పత్తులు, కూరగాయలకు ఆన్‌లైన్ మార్కెటింగ్ సంస్థలు భాగస్వాములు కావడం గర్వించదగ్గ విషయమని వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుడు వీ విజయసాయి రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపునకు ఆయా కంపెనీలు స్పందించాయని చెప్పారు. ఫ్లిప్‌కార్ట్ ఇప్పటికే అనంతపురం జిల్లాలోని పలు మహిళ, రైతు సొసైటీలతో ఒప్పందాలు కుదుర్చుకోవడం శుభపరిణామమని అన్నారు.

## ఈ సారి పవన్ ఎక్కడా...

ఏలూరు, అక్టోబరు 28, ఎక్కడైనా పోయిన చోటే వెతుక్కోమన్నారు. కానీ రాజకీయాల్లో అది కొన్నిసార్లు సాధ్యం కాదు. పార్టీల అధినేతలందరికీ ఏదో ఒక శాశ్వత నియోజకవర్గం ఉంది. చంద్రబాబుకు కుప్పం, జగన్ కు పులివెందుల ఉన్నాయి. వారు అక్కడ ప్రచారానికి వెళ్లకుండానే గెలుస్తారు. కానీ జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు మాత్రం అటువంటి పక్కా నియోజకవర్గం లేకుండా పోయింది. గత ఎన్నికల్లో గాజువాక, భీమవరం నుంచి పోటీ చేసి రెండు చోట్ల ఓటమి పాలయ్యారు.ఈసారి ఎన్నికల్లో పవన్ కల్యాణ్ ఎక్కడి నుంచి పోటీ చేస్తారన్నది చర్చగా మారింది. పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు పవన్ కల్యాణ్ మరోసారి గాజువాక నుంచి పోటీ చేసే అవకాశాలు కన్పించడం లేదు. గాజువాకలో పవన్ పోటీ చేసి టెన్షన్ పడాల్సిన పనిలేదంటున్నారు. గత ఎన్నికల్లోనే చంద్రబాబు లోపాయికారీతనంగా పవన్ కు మద్దతిచ్చారని అక్కడ అధిక సంఖ్యలో ఉన్న సామాజికవర్గం వైసీపీ?కి అండగా నిలిచింది. అందువల్లనే పవన్ కల్యాణ్ ఓటమి పాలయ్యారు.పవన్ కల్యాణ్ గత ఎన్నికల్లో ఉత్తరాంధ్రను ఎంచుకున్నారు. కానీ ఈసారి రాయలసీమలో పోటీ చేస్తారంటున్నారు. సీమ ప్రాంతంలోని తిరుపతి నియోజకవర్గం తనకు సేఫ్ ప్లేస్ అని పవన్ కల్యాణ్ నమ్ముతున్నారు. సీమ నుంచి పోటీ చేశామన్న సంకేతాలను పంపవచ్చు. దీంతో జగన్, చంద్రబాబు, పవన్ కల్యాణ్ ముగ్గురు సీమ ప్రాంతం నుంచి పోటీ చేసినట్లవుతుందని జనసేన పార్టీ సీనియర్ నేత ఒకరు చెప్పారు.అందుకే పవన్ కల్యాణ్ గాజువాక వైపు చూడటం లేదు. 2019 ఎన్నికల్లో ఓటమి పాలయిన తర్వాత పవన్ కల్యాణ? ఇప్పటి వరకూ విశాఖకు రాలేదు. గత నెల 31వ తేదీన ఆయన విశాఖ రానున్నారు. రాజమండ్రి, అనంతపురం వంటి ప్రాంతాలను పర్యటించారు కాని విశాఖకు మాత్రం ఇంతవరకూ ఆయన రాలేదు. 31న విశాఖకు వచ్చినా స్టీల్ ప్లాంట్ కార్మికుల ఆందోళనకు పరిమితమవుతారు. దీంతో గాజువాకకు పవన్ కల్యాణ్ గుడ్ బై చెప్పినట్లేనని తెలుస్తోంది. భీమవరం నుంచి కూడా ఈసారి పవన్ కల్యాణ్ పోటీ చేయరని చెబుతున్నారు.

# ముందుకు పడని మూడో రైల్వే పనులు



విశాఖపట్టణం, అక్టోబరు 28, విశాఖ కేంద్రంగా ఉన్న వాల్తేరు రైల్వే డివిజన్‌ను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎత్తివేయడమే కాకుండా, ఈ డివిజన్ పరిధిలోని పలు రైలు ప్రాజెక్టుల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. వాల్తేరు పరిధిలో సర్వే పూర్తయి ఏళ్లు గడుస్తున్నా కీలకమైన థర్డ్ లైన్, డబ్లింగ్, ఎలక్ట్రిఫికేషన్ పనుల విషయంలో తీవ్ర తాత్సారం చేస్తోంది. దేశంలోనే కీలకమైన రైల్వే కేంద్రం వాల్తేరు (విశాఖపట్నం). ప్రతి రోజూ 120 రైళ్లు ఈ మహానగరం మీదుగా దేశంలోని వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నాయి. కోవిడ్-19 వచ్చాక ప్రస్తుతం 90 రైళ్లు నడుస్తున్నాయి. రైళ్ల రద్దీ కారణంగా విశాఖపట్నం అవుటర్‌లో వాటిని నిలిపేయడం, ట్రాఫిక్ డైవర్షన్ నిత్యకృత్యమైంది. రైలు లైన్ల పనుల్లో కేంద్ర ప్రభుత్వం చొరవ చూపకపోవడమే ఇందుకు కారణంగోపాలపట్నం-విశాఖపట్నం ఎనిమిది కిలోమీటర్ల థర్డ్ లైన్ కోసం 2015లోనే సర్వే పూర్తయినా నేటికీ నిధులు విడుదల చేయలేదు. అప్పట్లో రూ.106 కోట్లు అంచనా వేయగా, జాప్యం కారణంగా ఇప్పుడు నిర్మాణ వ్యయం రూ.160 కోట్లకు పెరిగింది. ఈ లైను పూర్తి కానందున విశాఖపట్నం జంక్షన్‌కు సమీపాన రైళ్లను గంటల కొద్దీ నిలిపేయాల్సి వస్తోంది. కంచరపాలెం, గోపాలపట్నం, అనకాపల్లి, దువ్వాడ వద్ద ఇది నిత్యకృత్యంగా మారిపోయింది. విజయనగరం-పలాస (బైపాస్ లైన్) సర్వే పూర్తయింది. రూ.1200 కోట్లు అంచనా వ్యయంతో రూపొందించబడిన థర్డ్ లైన్ పనులకు మోక్షం కలగడం లేదు. పాత రైలు ప్రాజెక్టు గోపాలపట్నం-విజయనగరం థర్డ్ లైన్ ఒక్కటే 2014 నుంచి 2021 వరకూ బిజెపి పాలనలో పూర్తయింది. విజయనగరం-టిట్లాగర్ 3వ లైనుకు క్లియరెన్స్ ఇవ్వలేదు. కెకెలైన్ డబ్లింగ్, ఎలక్ట్రిఫికేషన్ రూ.7 వేల కోట్లతో 470 కిలోమీటర్లు జరగాల్సిన ప్రాజెక్టుకు కేంద్ర రైల్వే బోర్డు అనుమతి ఇవ్వలేదు. రూ.1,200 కోట్లతో రాయగడ-కోరాపుట్ 170 కిలోమీటర్ల డబ్లింగ్ పనులకు అతీగతీ లేదు. రైల్వే చరిత్రలో ఏటా రూ.6,500 కోట్లు టర్నోవర్ సాధించడంలోనూ, రైలు ట్రాఫిక్‌లోనూ కీలకమైన వాల్తేరు రైల్వే డివిజన్ ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల పరిధిలో విస్తరించి ఉంది. ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళంలోపాటు ఒడిశాలోని కోరాపుట్, రాయగడ, గజపతి జిల్లాలు, ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్, దంతేవాడ కూడా దీని పరిధిలోనే ఉన్నాయి. వాల్తేరు రైల్వే డివిజన్‌ఉసురు తీసిన బిజెపి ప్రభుత్వం, దీని పరిధిలోని పలు ప్రాజెక్టులను చేపట్టకుండా ఉత్తరాంధ్రకు తీవ్ర అన్యాయం చేస్తుండడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి

# రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత విధానాల వల్ల విద్యారంగం కుదేలైంది

**- టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి**

రాజమండ్రి అక్టోబరు 28, నేడు రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత విధానాల వల్ల విద్యారంగం కుదేలైపోతోందని టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడిన మాటలు మీ కోసం.. స్వాతంత్రానంతరం అనేక మిషనరీస్, ప్రైవేటు వ్యక్తులు విద్యాలయాలు స్థాపించి పేద విద్యార్థులను ఆదుకున్నారు. ఆరోజుల్లో భూములు సేకరించి భారీఎత్తున పాఠశాలలు, కళాశాలలు స్థాపించారు. ఫలితంగా రాష్ట్రంలో ముఖ్యంగా కోస్తా జిల్లా ప్రాంతంలో విద్యా వ్యాప్తికి అవకాశం వచ్చింది. ఈరోజున రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వ కాలంలో విదేశీ విద్య నిధులన్నీ తగ్గించేశారు. ఫీజురీయంబర్స్ మెంట్ ను ఎత్తేశారు. అమ్మఒడి పేరుతో ముగ్గురు, నలుగురు పిల్లలకు అవకాశాలున్నాకూడా ఒక్కరికే ఇస్తున్నారు. ఎయిడెడ్ పాఠశాలలను రద్దు చేశారు. నిర్వహణా బాధ్యతలను ప్రభుత్వం తీసుకుంటోందనటంతో ప్రైవేటు పాఠశాలల్లో చదివే లక్షలాదిమంది పిల్లలు రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. ఈ విషయంగా ఆందోళనలు కూడా జరుగుతున్నాయి. మిషనరీ సంస్థలు, ప్రైవేటు విద్యాలయాలకున్న విలువైన భూములపై ప్రభుత్వం కన్నుపడింది. వాటిని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చుకోవాలనుకున్న ప్రభుత్వ ఆలోచన దుర్మార్గమైంది. దీంతో విద్య నాశనమవుతోంది. ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో ప్రభుత్వముంది. ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ పోస్టులలో పనిచేసే వారు ఎప్పటికైనా పరమనెంట్ కాకపోతామా అని చాలామంది అతి తక్కువ జీతాలకు పనిచేస్తున్నారు. ప్రభుత్వం ఈ విధానం తేవడంతో గందరగోళమేర్పడుతోంది. పాఠశాలలు, కళాశాలలు మూసివేసే పరిస్థితి వచ్చింది. దీంతో అనేకమంది ఉపాధ్యాయులు రోడ్డున పడ్డారు. ఈ ప్రభుత్వం సింగిల్ టీచర్ విధానాన్ని తెచ్చి విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారు. 67 శాతం దాటిన అక్షరాస్యతా విధానాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన ఈ ప్రభుత్వం పాఠశాలలకు వెళ్లే పిల్లల్ని పనికి వెళ్లేలా చేసింది. రద్దు చేసిన ఫీజురీయంబర్స్ మెంట్ ను తక్షణమే ప్రభుత్వం అమలు చేయాలి. పాఠశాలలకు, కళాశాలలకు ఇవ్వాల్సిన ఫీజురీయంబర్స్ మెంట్ ను వెంటనే ప్రభుత్వం చెల్లించాలి. పాఠశాలలు, కళాశాలలు మూసేసే విదానం తప్పు. ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తూ పోతే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# బ్యాంకర్లు తమ లక్ష్యాలను అధిగమించాలని ఆదేశించిన కలెక్టర్



నెల్లూరు అక్టోబరు 28, జిల్లాలో వ్యవసాయ రుణాలు ఇవ్వడంలో బ్యాంకర్లు తమ తమ లక్ష్యాలను అధిగమించాలని నెల్లూరు జిల్లా కలెక్టర్ చక్రధర బాబు పేర్కొన్నారు. స్థానిక కస్తూరి దేవి హై స్కూల్ ప్రాంగణంలో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రుణ వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అభివృద్ధికి 18 వేల రుణ గ్రహీత రైతులకు కార్డులు అందజేశామన్నారు. వీరందరికీ ఆయా ప్రాంతాల బ్యాంకులు వ్యవసాయ రుణాలు మంజూరు చేయాలని సూచించారు. అప్పు అనే విషయం యుగయుగాలుగా వస్తుందన్నారు. తొలుత కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి తన వివాహ సమయంలో కుబేరుని దగ్గర అప్పుచేసి ఇప్పటికి కూడా వాయిదాలు చెల్లిస్తున్నట్లు పురాణాలు చెబుతున్నాయని అని అన్నారు. ఇదేవిధంగా మానవ మనుగడకు అప్పు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చేసిన అప్పులు వాయిదాల ప్రకారం గా చెల్లించినట్లు అయితే బ్యాంకుల అభివృద్ధితో పాటు మరికొంతమందికి బ్యాంకులు ఆర్థిక సహాయం అందజేశారు అవకాశముందన్నారు. ముఖ్యంగా వ్యవసాయ, గృహ, వాహన, విద్య రుణాలు అధికశాతం అవసరం అవుతున్న విషయం విధితమే అని అన్నారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివరాం ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు బ్యాంకర్లు తమ లక్ష్యాలను అధిగమించేందుకు తమ వంతు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు .ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులు ఏర్పాటు చేసిన స్టాల్స్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమం లీడ్ బ్యాంక్ మేనేజర్ శివరాం ప్రసాద్ మరియు ఏపీజీబీ, కెనరా బ్యాంక్, సిండికేట్ బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంక్, హెచ్డిఎఫ్సి, క్యాథలిక్ సిరియన్ బ్యాంకు, ఆంధ్ర బ్యాంకు తదితర బ్యాంకు మేనేజర్లు మరియు ఆయా బ్యాంకుల సిబ్బంది, రైతులు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# విజయమ్మ స్థానంలో భారతి..?

గుంటూరు, అక్టోబరు 28, పార్టీలో సంస్థాగత ఎన్నికలు జరగాలి. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయంలో ఎన్నికలు నిర్వహించి తిరిగి పార్టీ కార్యవర్గాన్ని ఎంచుకోవాల్సి ఉంటుంది. కానీ వైసీపీ గత కొన్నేళ్లుగా సంస్థాగత ఎన్నికలను నిర్వహించడం లేదు. దీనిపై కొందరు ఎన్నికల కమిషన్ ను ఆశ్రయించే అవకాశముంది. న్యాయస్థానం గడప కూడా తొక్కే అవకాశాలు కన్పిస్తున్నాయి. 2019 ఎన్నికలకు ముందు వైసీపీ ప్లీనరీ నిర్వహించింది. అయితే మూడేళ్లు గడుస్తున్నా ప్లీనరీ ఊసేలేదు. రాజ్యాంగం ప్రకారం ఏ పార్టీ అయినా ప్రతి రెండేళ్లకు ఒకసారి పార్టీ ప్లీనరీని నిర్వహించాలి. సంస్థాగత ఎన్నికలను కూడా పూర్తి చేయాలి. వైసీపీ 2017లో ప్లీనరీని నిర్వహించింది. ప్రస్తుతం పార్టీ గౌరవాధ్యక్షురాలిగా విజయమ్మ, అధ్యక్షుడిగా జగన్ కొనసాగుతున్నారు. 2019లోనే పార్టీలో తిరిగి ఎన్నికలను నిర్వహించాల్సి ఉండగా ఇంతవరకూ ఆ దిశగా వైసీపీ ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ కొత్త కార్యవర్గం ఏర్పాటు చేయడం పార్టీకి కూడా అవసరమే. నామినేటెడ్ పోస్టులు, పదవులు దక్కని వారిని పార్టీ పదవుల్లో నియమించే అవకాశముంది. అయితే మంత్రి వర్గ విస్తరణ జరిగిన తర్వాత పార్టీ ప్లీనరీ ఏర్పాటు చేసే అవకాశాలున్నాయని తెలుస్తోంది. మంత్రి పదవి దక్కని సీనియర్లకు పార్టీ పదవులు అప్పగించాలన్న యోచనలో జగన్ ఉన్నారు. ఈసారి గౌరవాధ్యక్షురాలిగా విజయమ్మను కొనసాగిస్తారా? లేదా? అన్నది కూడా సందేహమే. మరోవైపు వైసీపీ రెబల్ ఎంపీ రఘురామ కృష్ణరాజు పార్టీ సంస్థాగత ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. తాను అధ్యక్ష పదవికి పోటీ చేయనున్నట్లు కూడా ప్రకటించారు. ఆయన సంస్థాగత ఎన్నికలను నిర్వహించకపోవడంపై ఎన్నికల కమిషన్ కు కూడా ఫిర్యాదు చేసే అవకాశముంది. పొరుగు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ సంస్థాగత ఎన్నికలను పూర్తి చేసుకుంది. దీంతో జగన్ కూడా పార్టీ సంస్థాగత ఎన్నికలకు సిద్ధమవుతున్నారని చెబుతున్నారు. బహుశ వచ్చే ఏడాది జూన్ నెలలో జరిగే అవకాశాలున్నాయి.

# రైలు కిందపడి మహిళ ఆత్మహత్య

ఏలూరు పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు పవర్ పేట రైల్వేస్టేషన్ సమీపంలో రైలుకిందపడి గుర్తు తెలియని మహిళ మృతి చెందింది. ఉషా పిక్చర్ సమీపంలో చిట్టివలస పాకలు ప్రాతంలోని రైల్వే ట్రాక్ పై సింహాద్రి ఎక్స్ ప్రెస్ క్రింద పడి ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. మృతురాలు ఆకుపచ్చ డిజైన్తో ఉన్న లేత ఆకుపచ్చ చీర, ఎరుపు లంగా, ఎరుపు, పసుపు, ఆకుపచ్చ డిజైన్తో ఉన్న జాకెట్ ధరించింది. ఏలూరు రైల్వే పోలీసులు కేసునమోదు చేసారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేపట్టారు...

# పశ్చిమ గోదావరి జిల్లాలో సామాజిక వర్గాల మధ్య ఘర్షణ

ఏలూరు అక్టోబరు 28పశ్చిమ గోదావరి కాళ్ల మండలంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఏలూరు పాడులో రాత్రి రెండు సామాజిక వర్గాలు కర్రలతో దాడి చేసుకున్నాయి. ఈ ఘర్షణలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన వారిని స్థానికులు ఆస్పత్రి తరలించారు. ఘర్షణకు గల కారణం ఒక సామాజిక వర్గం యువకులు బైక్ పై వేగంగా వస్తూ..మరో సామాజిక వర్గానికి చెందిన యువకుడిని ఢీకొట్టారు. దీంతో యువకుడికి గాయాలయ్యాయి. ఎందుకు ఢీకొట్టారని అడిగినందుకు ఆ వర్గం యువకులు దాడి చేశారు. దాడి జరిగిన విషయాన్ని యువకుడు వారి వర్గానికి చెప్పడంతో ఇరువురి మధ్య తీవ్ర స్థాయిలో ఘర్షణ చోటు చేసుకుంది. దీనిపై సమాచారం తెలుసుకున్న పోలీసులు రెండు వర్గాలపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సచివాలయ సిబ్బందిపై వాలంటీర్ దౌర్జన్యం

ఒంగోలు అక్టోబరు 28ప్రకాశం జిల్లా కనిగిరి మండలం, ఎన్ గొల్లపల్లిలో సచివాలయ సిబ్బందిపై వాలంటీర్ ఉదయ్ కిరణ్ దౌర్జన్యం ప్రదర్శిస్తున్నాడు. సిబ్బందిపై పెత్తనం చేస్తూ.. తాను చెప్పినట్లు వినకపోతే ఉన్నతాధికారులకు అనవసర ఫిర్యాదులు చేస్తున్నాడు. మహిళా సిబ్బందిపై తరచూ దుర్భాషలాడుతున్నాడు. అధికార పార్టీ నేతల అండదండలతో వాలంటీర్ రెచ్చిపోతున్నాడు. వాలంటీర్ ప్రవర్తనతో విసుగు చెందిన సచివాలయ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# భక్తి శ్రద్ధలతో శ్రీ నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ట



నెల్లూరు అక్టోబరు 28,నెల్లూరు జిల్లా ,గూడూరు పట్టణం, పటేల్ వీధిలో ఉన్న శ్రీ సాయి సత్సంగ నిలయంలోని దుర్గాదేవి ఉప పీఠం నందు హిందూ ధర్మ పరిరక్షణ జిల్లా కో ఆర్డినేటర్, సమరసత రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కోటా సునీల్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో వేదపండితులు శాస్త్రయోక్తంగా శ్రీ నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబా వారి కాకడ హారతి, నిత్య పూజ, నిత్య రుద్రాభిషేకం, నిత్య నవావరణ హోమమం నిర్వహించారు. వేద పారాయణం, ఆవాహిత దేవతా పూజ, అధివాసాంగ హోమములు, మూల మంత్ర హోమాలు, యోగిని, వాస్తు, క్షేత్ర పాలక, నవగ్రహ సర్వతోభద్ర మండల హోమాలు,

**-హోమాలు పూజలు నిర్వహించిన వేదపండితులు**

**- శ్రీ సాయి సత్సంగ నిలయంలో అన్నదానం, ప్రత్యేక పూజలు**

శ్రీ విజయ దుర్గా అమ్మవారి మరియు గురుదేవులు వారి సంపూర్ణ అనుగ్రహంతో ,శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, శ్రీ భవాని శంకర స్వామి, శ్రీ సూర్య నారాయణ స్వామి, శ్రీ షిరిడి సాయిబాబా వార్ల యంత్ర స్థాపన, తదుపరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, శ్రీ భవాని శంకర స్వామి, శ్రీ షిరిడి సాయిబాబా వార్ల విగ్రహ ప్రతిష్ట విశేషరీతిలో జరిపారు. తదుపరి అష్ట బంధనం, మూర్తి హోమం, జీవన్యాసం, కళాన్యాసం,నాడీఅనుసంధానం,స్పర్శాహుతి, ప్రాణ ప్రతిష్ట, ఆజ్య పూర్ణాహుతి, కుంభాభిషేకం, విశేష అలంకరణ, దర్పణ, గో, బాల, కన్య, దంపతి, అన్నకూట, సర్వ దర్శనం, విశేష అర్చన, మహా నివేదన, నీరాజన మంత్ర పుష్పములు విశేష రీతిలో అనంతరం శివపార్వతుల కళ్యాణం మరియు లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం విశేషరీతిలో జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో పెంచలకోన దేవస్థానం మాజీ చైర్మన్ తానంకి నానాజీ శ్రీశైల మల్లికార్జున దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మాజీ నెంబర్ గిరీష్ రెడ్డి కోటా ప్రకాశం స్వామి దంపతులు, కోటా సునీల్ కుమార్ స్వామి దంపతులు, వేదపండితులు, భక్తులు తదితరులుపాల్గొన్నారు.

# గోవాలో పీకే టూర్

పానాజీ, అక్టోబరు 28, (న్యూస్ పల్స్)గోవాలో పర్యటిస్తున్న రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ప్రధాని మోదీ, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీపై విచిత్రమైన కామెంట్లు చేశారు. రానున్న మరికొన్నేండ్లపాటు బీజేపీ అతిపెద్ద శక్తిగా నిలుస్తుందని, బీజేపీ గెలిచినా, ఓడినా రాజకీయాలకు కేంద్రంగా ఉంటుందన్నారు. నరేంద్ర మోదీ బలం తెల్సుకుంటేనే ఆయన్ని ఓడించగలరని చెప్పారు. ప్రజలు మోదీని ప్రధాని పీఠం నుంచి తోసేసే రోజు కోసం రాహుల్‌గాంధీ ఎదురుచూస్తున్నారని చురకలంటించారు. మోదీ అధికారంలో ఉన్నంత వరకే బీజేపీ బలంగా ఉంటుందన్న భ్రమల్లో రాహుల్ ఉన్నారని చమత్కరించారు. మూడింట ఒక వంతు ఓట్లు మాత్రమే బీజేపీ వస్తుంటే.. మిగతా రెండు వంతుల ఓట్లను 10-15 పార్టీలు పొందుతున్నాయని, దీనికి కాంగ్రెస్ బలహీనతే ప్రధాన కారణమన్నారు. భారతీయ జనతా పార్టీ రాబోయే దశాబ్దాల పాటు భారత రాజకీయాల్లో ప్రధాన శక్తిగా కొనసాగుతుందని ప్రశాంత్ కిషోర్ అభిప్రాయపడ్డారు. మొదటి 40 ఏండ్లు భారత రాజకీయాల్లో కాంగ్రెస్ కేంద్రంగా ఉన్నట్లే.. బీజేపీ ఓడిపోయినా, గెలిచినా కూడా రాజకీయాలకు కేంద్రంగా నిలుస్తుందని చెప్పారు. నరేంద్ర మోదీ బలాన్ని అర్థం చేసుకోకపోతే, అతన్ని ఓడించలేరని స్పష్టం చేశారు. చాలా మంది తమ శక్తిని అర్థం చేసుకోవడానికి సమయాన్ని వెచ్చించరని చెప్పారు. మోదీ పాపులారిటీకి కారణం ఏంటో అర్థం చేసుకుంటే గానీ, ఆయన్ను ఓడించడానికి కౌంటర్ దొరుకుతుందని కాంగ్రెస్ నేతలకు సూచించారు. మోదీపై ప్రజలు కోపంతో ఉన్నారని, ఆయన్ను బయటకు పంపిస్తారనే ఉచ్చులో ఎప్పుడూ పడొద్దని ప్రశాంత్ కిషోర్ చెప్పారు. బహుశా మోదీని పారద్రోలవచ్చేమో కానీ, బీజేపీ ఎక్కడికీ వెళ్లదన్నారు. రాబోయే కొన్ని దశాబ్దాలు బీజేపీతో పోరాడాల్సి ఉంటుందని, అందుకు మానసికంగా, శారీరకంగా కాంగ్రెస్ నేతలు సిద్ధంగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ గురించి మాట్లాడుతూ.. మోదీ అధికారంలో ఉన్నంత వరకు మాత్రమే బీజేపీ బలంగా ఉంటుందన్న భ్రమలో రాహుల్ ఉన్నారని, బహుశా ప్రజలు మోదీని అధికారం నుంచి త్రోసిపుచ్చే సమయం కోసం ఎదురుచూస్తున్నట్లు రాహుల్ భావిస్తున్నాడని చెప్పారు.

# ధరల పెరుగుదలపై నిరసన

విశాఖపట్నం అక్టోబరు 28 రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై విశాఖలో సిపి ఎం నేతలు నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజురోజుకూ పెట్రోలు, డీజిల్ ధరలు రోజు పెంచు తూ ప్రజలను లూటీ చేస్తుందని విమ ర్శించారు. తక్షణమే పెంచిన పెట్రోల్, డీజిల్, నిత్యవసర వస్తువుల సరుకుల ధరలు తగ్గించాలనే డిమాండ్ తో ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి వాహనాలను నడిపిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. పెట్రోల్ ధరల పెరుగుద లతో అన్ని రకాల వస్తువులపై భారిగా ధరలు పెరిగే అవకాశం ఉందని సీపీ ఎం నేత నర్సింగరావు అన్నారు.

# సీఐటీయూ అందోళన

పుట్టపర్తి అక్టోబరు 28, పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను నిరసిస్తూ అనంతపురం జిల్లా పుట్టపర్తి హనుమాన్ సర్కిల్ లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని పేదలపై పెనుభారం మోపుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి నశించాలి అని నినాదాలు చేశారు. అనంతరం సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరసింగరావు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక చమురు ధరలు విపరీతంగా పెంచుతూ సామాన్యుడి నడ్డి విరుస్తోందన్నారు. స్టాక్ మార్కెట్లు సెన్సెక్స్ పెరిగిన రీతిలో నిత్యం పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతుండ డంతో సామాన్యులు ఆర్థికంగా చితికి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగాయని పెట్రోల్ డీజిల్ ధరలు పెంచుతున్న ప్రభుత్వం క్రూడాయిల్ ధరలు తగ్గినా పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించకపోవడం ఏంటని మండిపడ్డారు. ఇప్పటికైనా పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా పోరాటాలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

# పదిహేను నెలల తరువాత భక్తుల కు పాతాళ గణపతి దర్శనం

శ్రీకాళహస్తిఅక్టోబరు 28, ముక్కంటి దర్శనార్థం వచ్చే భక్తుల కు పాతాళ గణపతి ని దర్శించుకునే అవకాశాన్ని అదికారులు కల్పించారు. కరోనా తీవ్రత నేపథ్యంలో సుమారు 15 నెలలగా భక్తులను ఇక్కడి ఆలయం లోకి అనుమతించడం లేదు. భక్తుల ను ఆకట్టుకునే ఈ పాతళ వినాయక స్వామి దర్శనానికి సోమవారం నుంచి భక్తులను అనుమతించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గంటల తరబడి నిరీక్షించి గణనాథుడిని దర్శించుకున్నారు.

# విచ్చలవిడిగా గంజాయి, డ్రగ్స్

విజయవాడ అక్టోబరు 28, ఏపీ గంజాయ్,డ్రగ్ ఆంధ్రప్రదేశ్ గా మారిపోయింది. రాష్ట్రంలో గంజాయ్,డ్రగ్స్ విచ్చలవిడిగా సరఫరా జరుగుతోందని జనసేన అధికారప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన మహేష్ ఆరోపించారు. దేశంలో ఎక్కడ డ్రగ్స్,గంజాయ్ పట్టుబడినా మూలాలు ఏపీ లో ఉండడం బాధాకరం. పొరుగు రాష్ట్రాల పోలీసు అధికారులు మీడియా సమావేశంలో పట్టుబడ్డ గంజాయ్,డ్రగ్స్ మూలాల ఏపీ లో ఉన్నాయని చెబుతున్నారు. ఒక్క విజయవాడలోనే 7 కేజీల గంజాయ్ పట్టుబడిందని,ఇప్పటివరకు 560 మంది విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చామని పోలీసులు చెబుతున్నారు. విజయవాడలోనే కాదు 13 జిల్లాలో పరిస్తితి ఇలానే ఉంది. గంజాయ్,డ్రగ్స్ అక్రమ సరఫరా అడ్డుకోవాల్సిన జగన్ ప్రభుత్వం చోద్యం చూస్తోంది. గంజాయ్,డ్రగ్స్ కు పెద్దఎత్తున యువత బానిసలుగా మారిపోతున్నారు. డ్రగ్స్ మాఫియాతో ఉత్తరాంధ్ర డాన్ విజయసాయిరెడ్డికి లింకులున్నాయన్న అనుమానం వ్యక్తం అవుతోంది. మన్యంలో గంజాయ్ సాగును ధ్వంసం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. డ్రగ్స్,గంజాయ్ అక్రమ సరఫరాతో దేశం మొత్తం ఏలెత్తి ఏపీ వైపు చూపిస్తోంది. విశాఖ ఉక్కుతో ఏపీ ప్రజలకు ఎంతో అనుబంధం ముడిపడివుందని అన్నారు.

# 8విశాఖలో గంజాయి రవాణా లేదు

విశాఖపట్నం అక్టోబరు 28,విశాఖ నగరం లో గంజాయి రవాణా లేదని.. చిన్న మొత్తంలో పంపిణీ అవుతున్న దానిపై కేసులు నమోదు చేస్తున్నామని విశాఖ పోలీస్ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా తెలిపారు. 292 గంజాయి వ్యసనపరులను కౌన్సిలింగ్ చేసినట్లు చెప్పారు.. గంజాయి రవాణా చేస్తే చూస్తూ ఊరుకోమని.. దశలవారీ నియంత్రణకు ప్లాన్ చేశామన్నారు. విశాఖ టీడీపీ కార్యాలయం పై ఆందోళన కారులు ఎలాంటి నష్టనీ కలిగించలేదని.. లోపలకు వెళ్లే ప్రయత్నం చేస్తే అడ్డుకున్నమ్మన్నారు.. విశాఖ లో బటన్ నైఫ్ తో సంచరించడం నిషేధమని ప్రకటించారు. మరి రాష్ట్రంలో లేని విధంగా విశాఖలో బటన్ నైఫ్ లు వాడుతున్నారని పోలీస్ కమిషనర్ చెప్పారు. పాత నేరస్తులపై ఎప్పటికప్పుడు నిఘా పెడుతున్నామని అందుకే రాత్రివేళల్లో సంచరించే వారి నుంచి ఫింగర్ప్రింట్ లు తీసుకుంటున్నట్లు సి పి తెలిపారు. దీపావళి టపాసులు విషయంలో కొన్ని ఆంక్షలు అమలు చేస్తున్నామని, పర్యావరణహిత టపాసులు అమ్మకాలకు అనుమతులు ఉంటాయని పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

# నెల్లూరు జిల్లా జవహర్ భారతీ కాలేజీ విద్యార్థుల ఆందోళన

నెల్లూరు నెల్లూరు జిల్లా కావలిలోని జవహర్ భారతీ జూనియర్ కాలేజీలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్నారంటూ నిరసన చేపట్టారు. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఏడాదికిగానూ రూ. 7 వేలు ఫీజు అయితే రూ. 10 వేలు కట్టాలంటూ యాజమాన్యం విద్యార్థులపై ఒత్తిడి చేస్తోందన్నారు. మీడియా రావటంతో విద్యార్థులు లోపలికి వచ్చి చర్చించుకోవాలంటూ యాజమాన్యం బెదిరిస్తోందని విద్యార్థులు తెలిపారు.

# పరుగులు తీస్తున్న పెట్రోలు, డీజిల్

నంద్యాల అక్టోబరు 28, ( విభారె) నంద్యాల పట్టణంలోని నూనెపల్లె సర్కిల్ వద్ద గురువారం నాడు వామపక్ష పార్టీలు ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించారు. నేడు రవాణా సౌకర్యం పెరగడంతో ఎక్కడికైనా సులువుగా వెళ్ళే అవకాశం ఏర్పడింది. వామపక్ష నాయకులు మాట్లాడుతూ దాదాపు ప్రతి ఇంటిలో ద్విచక్ర వాహనాలు ఉన్నాయి . ఏ చిన్న పని కోసమైనా ద్విచక్రవాహనం వినియోగించడం పరిపాటిగా మారింది . పేద , మధ్య తరగతి ప్రజలు ఉద్యోగ , ఉపాధి నిమిత్తం ఆటోలపై ఆధారపడుతున్నాయి . రోజు రోజుకు పెరుగుతున్న పెట్రోల్ , డీజిల్ ధరలు రవాణా రంగంతో పాటు జిల్ పెట్రోల్ ధరలు నానాటికీ పైకి ఎగబాగుతున్నాయి . సామాన్యులను బెంబేలెత్తిస్తున్నాయి . ధరలు రికార్డులు బద్దలు కొడుతున్నాయి . కరోనాతో సగటు జీవి ఆర్థిక పరిస్థితి కకావికలమైంది . ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో ఇంధన భారం నడ్డి విరుస్తోంది . రవాణా వ్యయం పెరగడం వలన సరకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి . వంటగ్యాస్ సిలిండర్ ధర కూడా అమాంతం పెరుగుతోంది . ప్రస్తుతం లీటరు పెట్రోల్ రూ .115.చేరువలో , డీజిల్ రూ 105 దగ్గర లో ఉంది . పరుగులెత్తుతున్న పెట్రో ధరలతో సామాన్య , మధ్యతరగతి ప్రజలు విలవిలలాడుతున్నారు . వెరసి పేద , మధ్యతరగతి వారు బతకడం కష్టంగా మారుతోంది . ఆగని

**గతి తప్పిన సామాన్య జీవనస్థితి**

**ప్రభుత్వాలు కనిక రించాలని వామపక్ష పార్టీల ధర్నాలు**

పెట్రో పరుగులు . డీజిల్ పరుగులు. సామాన్యులపై తీవ్ర ప్రభావం చూపుతోంది . ముఖ్యంగా ప్రైవేటు ఉద్యోగులు , ట్రాన్స్ పోర్టు వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడాల్సి వస్తుంది . పేద ప్రజలు శుభకార్యాలకు , ఆపద సమయంలో ప్రయాణాల కోసం భారీగా ఖర్చు చేయాల్సి వస్తుంది . కార్ల ప్రయాణం మరింత భారంగా మారింది . ఇతర వాహనాలను అద్దెకు తీసుకోవడం భారంగా మారింది

. సామాన్యులు బండి బయటకు తీయాలంటేనే భయపడాల్సిన ? అన్ని రంగాలపై ప్రభావం పెరిగిన రవాణా చార్జీలు గతి తప్పిన సామాన్య జీవనస్థితి దయనీయంగా మారింది అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వారికి తగిన న్యాయం చేయాలని కోరుతూన్నాము. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు బాబ ఫక్రుద్దీన్. పట్టణ కార్యదర్శి కె ప్రసాద్. సీపియం నాయకులు సీ.పి.ఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ అరాచకాలు మితిమీరి పోయాయి.

దికొట్కూరు. అక్టోబర్ 28( విభారె) కర్నూలు జిల్లా నందికొట్కూరు పోలీస్ స్టేషన్ లో టిడిపి మాజీ కార్పోరేటర్ శాంతరాజుపై దాడీ చేసిన మున్సిపల్ ఛైర్మన్ సుధాకర్ రెడ్డి ఆయన వర్గీయులపై కఠిన చర్యలు తీసుకోవాలని నంద్యాల పార్ల మెంట్ టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకట రెడ్డి బాధిత కుటుంబాలతో కలిసి నందికొట్కూరు పోలీసు స్టేషన్ లో నంద్యాల డిఎస్పి చిదానంద రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. శాంతరాజుపై దాడీ ఘటనను జిల్లా ఎస్పీ సీరియస్ గా తీసుకోవాలని,పోలీసు వ్యవస్థ అంటే వైసీపీ కార్యకర్తలు అనే భ్రమలో ప్రజలు ఉన్నారని అన్నారు. కాబట్టి భ్రమలు తొలగించి న్యాయం చేయాలని గౌరు వెంకటరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆరు నెలల క్రితం మున్సిపల్ ఛైర్మెన్ గా ఎన్నికైన సుధాకర్ రెడ్డి ఆదాయ వనరులు లేక రియల్ ఎస్టేట్ చేస్తూ సామాన్యులను బెదిరించి కోట్ల రూపాయల వసూళ్లకు పాల్పడుతున్నారని గౌరు వెంకటరెడ్డి ఆరోపించారు.వైసీపీ అధికారంలోకి వచ్చాక పోలీసులు మా కంట్రోల్ లో ఉన్నారని వైసీపీ నాయకులు దళితులపై అత్యాచారాలు, దాడులు చేస్తున్నారని గౌరు వెంకటరెడ్డి ఆగ్రహ వ్యక్తం చేశారు.వైసీపీ ప్రభుత్వంలో దళితులకు రక్షణ లేదని, వైసీపీ నేతలు దళితుల పైన ప్రతి రోజు దాడులకు తెగబడుతున్నారని విమర్శించారు. పోలీసు స్టేషన్ లోనే పోలీసుల ఎదుట దళితుడి పైన దాడి చేయడం దుర్మార్గపు చర్య అన్నారు.పోలీసు స్టేషన్ లోనే దళితులకు రక్షణ లేదన్నారు.నందికొట్కూరు లో వైసీపీ నాయకుల రౌడీయిజం, దౌర్జన్యం మితిమీరి పోయిందని అన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ దళితులకు అండగా ఉంటుందని అన్నారు. వైసీపీ నాయకులపై కఠిన చర్యలు

**దళితుల పై దాడులను తెలుగుదేశం పార్టీ సహించదు**

**దళితులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది**

తీసుకోవాలని కోరుతూ టిడిపి నాయకులు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాధిత కుటుంబాలతో కలిసి ర్యాలీగా పోలీసు స్టేషన్ కు వచ్చారు. స్టేషన్ వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ లు పలుచాని మహేష్ రెడ్డి, గిరీష్ రెడ్డి, పల్లె రఘురామి రెడ్డి, మాజీ సర్పంచి ఖాలీలుల్లా బేగ్, మాజీ మున్సిపల్ కౌన్సెలర్ మూర్తుజావలి, తెలుగుదేశం పార్టీ ఎస్ సి సెల్ నాయకులు జయసూర్య, కళాకర్, సోమ శేఖర్ ,బిసి సంఘం నాయకులు మహేష్ నాయుడు, వేణు, కార్యకర్తలు నరసింహ రెడ్డి, తడితరులు పాల్గొన్నారు.

**విత్తనాలు పంపిణి కార్యక్రమం లో పాల్గొన్న ఏ వో బాలకృష్ణ**

దర్శి అక్టోబర్ 28( విభారె) ప్రకాశం జిల్లా దర్శి మండలంలోని వెంకటచలం పల్లి గ్రామ రైతు బరోసా కేంద్రం వద్ద గురువారం శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానీకి దర్శి మండల వ్యవసాయ అధికారి వి బాలకృష్ణ నాయక్,దర్శి మండల ఎంపీపీ సుధారాణి, వైస్ ఎంపీపీ సోము దుర్గ రెడ్డి, మరియు వెంకటాచలంపల్లి సర్పంచ్ అంకాల శ్రావణి హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్సిడీ క్రింది అందజేస్తున్న విత్తన పథకాన్ని ప్రతి ఒక రైతు ఉపయోగించుకొని లబ్ధిపొందాలని సూచించారు. శనగ 1క్వింట ధర సబ్సిడీ పోను 5175 ,రూపాయలకు రైతులకు ఇవ్వడం జరుగుతుంది అని మొత్తం గ్రామానికి 14 క్వింటాలు శనగ విత్తనాలు రైతులకు అందించడం జరిగిందని తెలియజేసారు.

# మీరు చాలా చక్కెర వాడుతున్నారా? ఈ ప్రాణాంతక వ్యాధికి దగ్గరైనట్లే..!!



నాలుకకు తీపినిచ్చేది పంచదార, కానీ జీవితానికి చేదు. అవును! ఎక్కువ చక్కెర తీసుకోవడం వల్ల శరీరంలో రకరకాల వ్యాధులు వస్తాయి. చక్కెరపై చేసిన అనేక పరిశోధనలు క్యాన్సర్ మరియు కొన్ని ఇతర ప్రమాదకరమైన వ్యాధులకు దారితీసే అవకాశం ఉంది. కృత్రిమ చక్కెరతో కూడిన ప్రాసెస్ చేసిన ఆహారాలు మరియు పానీయాల ద్వారా ఎక్కువ కేలరీలు తీసుకోవడం ద్వారా మిమ్మల్ని మీరు అనారోగ్యానికి గురిచేస్తున్నారని తెలుసుకోవడం ముఖ్యం. కృత్రిమ మధుమేహం మరియు క్యాన్సర్‌పై వివిధ దశల్లో పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ పరిశోధనల్లో కొన్ని విషయాలను వెల్లడించారు. కార్బోహైడ్రేట్లలోని సహజ చక్కెరలు శరీరాన్ని పూర్తిగా పని చేయడానికి ఒక ముఖ్యమైన మూలం. ఇది శరీరానికి శక్తిని ఇస్తుంది. అందుకే ఆర్టిఫిషియల్ షుగర్ లో ఎనర్జీ ఎక్కువగా ఉన్నప్పటికీ ఇతర పోషకాలు లేకపోవడం వల్ల శరీరానికి హానికరం. అనవసరమైన శక్తి: అనవసరమైన శక్తి: ఈ అవాంఛిత చక్కెరను ఎక్కడ ఉంచాలో మెదడు, గుండె మరియు కణాలకు తెలియదు. కాబట్టి ఇవి కొవ్వు కణాలలో నిల్వ చేయబడతాయి. శరీరానికి అవసరం లేని శక్తి సాధారణంగా కొవ్వు కణాలలో నిల్వ చేయబడుతుంది. ఇవి ఏదో ఒక సమయంలో శరీరం గర్వపడేలా చేస్తాయి. అూఎఅ-19:మళ్లీ కోవిడ్ కొత్త వేరియంట్లు.. దీనిపై వ్యాక్సిన్ పని చేస్తుందా? అూఎఅ-19:మళ్లీ కోవిడ్ కొత్త వేరియంట్లు.. దీనిపై వ్యాక్సిన్ పని చేస్తుందా? ప్రాసెస్ చేసిన ఆహారాలు: ప్రాసెస్ చేసిన ఆహారాలు: సాధారణంగా మనం పండ్లు తింటాం. వాటిలో చక్కెర కూడా ఉంటుంది. కానీ వాటిలోని చక్కెర బంగాళాదుంప చిప్స్, మిఠాయి మరియు ఇతర ప్రాసెస్ చేసిన ఆహారాలలో చక్కెర కంటే భిన్నంగా ఉంటుంది. నాలుకకు రుచిని పెంచడంతోపాటు ఆహారానికి మరింత గ్లామర్ ఇవ్వడంతోపాటు ఎక్కువ రోజులు ఆహారం పాడవకుండా ఆయుష్షును పెంచే ఈ చక్కెరను వాడేందుకు తయారీదారులు ఏమాత్రం వెనుకాడటం లేదు. తీపి ఆహారం ఇష్టం లేదా? కానీ ఈ ఆహారాలలో అదనపు చక్కెర దాగి ఉంది!తీపి ఆహారం ఇష్టం లేదా? కానీ ఈ ఆహారాలలో అదనపు చక్కెర దాగి ఉంది! గుండెపై ప్రభావం చూపుతుంది: గుండెపై ప్రభావం చూపుతుంది: అమెరికన్ల రోజువారీ మద్యపానం చేసే వారిలో గుండె జబ్బులు ప్రధాన పాత్ర పోషిస్తాయి. "జామా ఇంటర్నల్ మెడిసిన్" అనే సంస్థ అధిక చక్కెర తీసుకోవడం మరియు గుండె జబ్బుల కారణంగా మరణాల మధ్య సంబంధాన్ని వెల్లడిస్తుంది. గుండె జబ్బులు చెడు ఆహారపు అలవాట్ల వల్ల వచ్చే దీర్ఘకాలిక వ్యాధిగా కూడా వర్ణించబడ్డాయి. ఈ విధంగా మీరు కేవలం ఒక రోజులో టాన్సిల్ సమస్యలను వదిలించుకోవచ్చుఈ విధంగా మీరు కేవలం ఒక రోజులో టాన్సిల్ సమస్యలను వదిలించుకోవచ్చు మధుమేహం వచ్చే అవకాశం: మధుమేహం వచ్చే అవకాశం: టైప్ 2 డయాబెటిస్‌కు వివిధ కారణాలు ఉన్నాయి. వాటిలో సులభంగా సరిదిద్దగలిగేది ఆహారపు అలవాట్లు. ముఖ్యంగా షుగర్ ఫుడ్స్ మానేయాలి. అధిక చక్కెర తీసుకోవడం ఇన్సులిన్ నిరోధకతను ప్రభావితం చేస్తుంది, తద్వారా రక్తంలో చక్కెరను నియంత్రించే హార్మోన్లకు ప్రతిస్పందించే కణాల కదలికను ప్రభావితం చేస్తుంది. సరైన ఆహారం, సరైన శిక్షణ, క్రమం తప్పకుండా వ్యాయామం, సరైన పానీయాలు ఎంచుకోవడం మరియు వివిధ వ్యాధులను నివారించవచ్చు. అన్నింటికంటే, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడం సవాలుతో కూడుకున్న పని. క్యాన్సర్: క్యాన్సర్: క్యాన్సర్‌ను నివారించడం చాలా కష్టం. క్యాన్సర్ నుండి బయటపడటం మరింత కష్టం. కానీ క్యాన్సర్ పూర్తిగా నయమై శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించవచ్చని ఆధునిక పరిశోధనల్లో తేలింది. క్యాన్సర్ ప్రమాదం: క్యాన్సర్ ప్రమాదం: జంక్ ఫుడ్స్ తీసుకోవడం అలవాటు చేసుకోవడం వల్ల క్యాన్సర్ రిస్క్ పెరుగుతుంది. నేషనల్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ క్యాన్సర్‌కు వివిధ కారణాలను నివేదిస్తుంది. సరైన ఆహారపు అలవాట్లతో పాటు, దీర్ఘకాలిక కణితులు, మద్యపానం, హార్మోన్లు మరియు వయస్సు కూడా క్యాన్సర్‌పై ప్రభావం చూపుతాయని చెప్పారు. వ్యాధి మూలం: వ్యాధి మూలం: ఆ అధ్యయనాల ప్రకారం, చక్కెర అధికంగా ఉండే ఆహారాలు కణితుల పెరుగుదలను పెంచుతాయి. సాధారణంగా, అనారోగ్యకరమైన ఆహారపు అలవాటు క్యాన్సర్ కణాల పెరుగుదలకు దోహదం చేస్తుంది. అందువల్ల, అటువంటి ఆహారం క్యాన్సర్కు మూలం. అందువల్ల, క్యాన్సర్‌ను నియంత్రించడానికి రూపొందించిన ఆహారం రోగులకు క్యాన్సర్ ప్రభావాన్ని మరింత పెంచకుండా నివారించడంలో సహాయపడుతుంది. చక్కెర ఆహారం: చక్కెర ఆహారం: అధిక చక్కెర ఆహారాలను నివారించడం క్యాన్సర్ మరియు ఇతర వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. సమతుల్య పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

# ఇదే జరిగితే మహేశ్ - బన్నీ మళ్లీ బరిలో దిగుతారేమో..?



2020 సంక్రాంతి సందర్భంగా సూపర్ స్టార్ మహేష్ బాబు - స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ బాక్సాఫీస్ వద్ద పోటీ పడిన విషయం తెలిసిందే. మహేష్ 'సరిలేరు నీకెవ్వరు'.. బన్నీ 'అల వైకుంఠపురములో' చిత్రాలు ఒక్క రోజు గ్యాప్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. కలెక్షన్ల సంగతి పక్కన పెడితే రెండూ సంక్రాంతి బ్లాక్ బస్టర్స్ గా నిలిచాయనే చెప్పాలి. కాకపోతే ఆ సమయంలో రెండు సినిమాల మధ్య జరిగిన వార్.. ఎవరికి వారు ఆధిపత్యం చూపించుకోవడం సినీ అభిమానులకు బాగా గుర్తుండి పోతుంది. అయితే కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మళ్ళీ మహేష్ - అర్జున్ మధ్య అలాంటి ఆసక్తికరమైన పోటీ ఏర్పడే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది.ప్రస్తుతం మహేష్ బాబు నటిస్తున్న 'సర్కారు వారి పాట' చిత్రాన్ని 2022 సంక్రాంతి కానుకగా జనవరి 14న రిలీజ్ చేస్తామని మేకర్స్ ప్రకటించారు. అయితే ఇప్పుడు జనవరి 6న వస్తున్న రాజమౌళి 'ఆర్.ఆర్.ఆర్' సినిమా కోసం మహేష్ తన చిత్రాన్ని వాయిదా వేసుకోనున్నారని ప్రచారం జరుగుతోంది. ఇదే కనుక జరిగితే వచ్చే ఉగాది కానుకగా 'సర్కారు వారి..' సినిమాను విడుదల చేయడానికి మహేశ్ ప్లాన్ చేసుకుంటారని అంటున్నారు. మరోవైపు అల్లు అర్జున్ నటిస్తున్న 'పుష్ప' పార్ట్-1 చిత్రాన్ని ప్రస్తుతానికి డిసెంబర్ 17న రిలీజ్ చేస్తామని చెబుతున్నారు.అయితే ఆంధ్రప్రదేశ్ లో టిక్కెట్లు రేట్ల సవరణ చేయకపోయినా.. పాన్ ఇండియా వైడ్ థియేటర్లు సరైన పద్ధతిలో తెరుచుకోకపోయినా 'పుష్ప' చిత్రాన్ని వాయిదా అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది. ఇదే జరిగితే పాన్ ఇండియా మార్కెట్ ని దృష్టిలో పెట్టుకొని పుష్ప చిత్రాన్ని ఏప్రిల్ నెలలో విడుదల చేసే ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో 'పుష్ప' ఇప్పుడున్న విడుదల తేదీని మిస్ చేసుకుంటే మాత్రం.. మరోసారి బాక్సాఫీస్ వద్ద మహేశ్ - అల్లు అర్జున్ తలపడనున్నారనే అనుకోవాలి. కాకపోతే ఈ రెండు సినిమాలను నిర్మిస్తున్నది మైత్రీ మూవీ మేకర్స్ వారే కాబట్టి కొంత గ్యాప్ తో ఈ చిత్రాలను రిలీజ్ చేసే ప్లాన్స్ చేసుకోవచ్చు. మరి రాబోయే రోజుల్లో ఏమి జరుగుతుందో చూడాలి.కాగా 'సరిలేరు నీకెవ్వరు' 'అల వైకుంఠపురములో' సినిమాల రిలీజ్ డేట్స్ - ప్రమోషన్స్ దగ్గర నుంచి ప్రతీ విషయంలో పోటీ పడిన సంగతి తెలిసిందే. సినిమాలు విడుదల అయ్యాక ఒకరు సంక్రాంతి మొగుడు అంటే.. మరొకరు సంక్రాంతి విన్నర్ అని చెప్పుకున్నారు. మాది ఇండస్ట్రీ హిట్ అంటే.. కాదు మాది ఇండస్ట్రీ హిట్ అని.. మా సినిమావి రియల్ కలెక్షన్స్ అంటే.. మావి జెన్యూన్ అండ్ ఆర్గానిక్ కలెక్షన్స్ అంటూ పోస్టర్స్ రిలీజ్ చేసుకుంటూ నువ్వా నేనా అన్నట్లు ఫైట్ చేశారు. వాస్తవానికి ఈ రెండూ మంచి కలెక్షన్స్ సాధించి విజయవంతం అయ్యాయి. కొన్ని ఏరియాల్లో మహేష్ సినిమా మంచి కలెక్షన్స్ తెచ్చుకోగా.. మరికొన్ని ఏరియాల్లో బన్నీ సినిమా డామినేషన్ చూపించింది. ఈ నేపథ్యంలో మరోసారి వీరిద్దరూ బరిలో దిగితే మాత్రం పోటీ ఆసక్తికరంగా ఉంటుందని చెప్పవచ్చు.'సర్కారు వారి పాట' చిత్రాన్ని పరశురామ్ పెట్లా తెరకెక్కిస్తున్నారు. ఇందులో మహేష్ సరసన కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తోంది. తాజాగా స్పెయిన్ లో ఓ సాంగ్ షూటింగ్ పూర్తి చేశారు. త్వరలోనే ఈ సినిమా కోసం థమన్ స్వరపరిచిన ఫస్ట్ సింగిల్ రిలీజ్ కాబోతోంది. మరోవైపు రెండు భాగాలుగా రానున్న 'పుష్ప' చిత్రానికి సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. రష్మిక మందన్నా ఇందులో హీరోయిన్. ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. గురువారం సినిమాలోని థర్డ్ సింగిల్ ని చిత్ర బృందం విడుదల చేయనుంది.


# చైతూ అఖిల్ అలాంటివి చేస్తే నేను ఒప్పుకోను నాగార్జున



నాగార్జున సూపర్ హిట్ మూవీ 'నిన్నే పెళ్లాడతా' సినిమా విడుదల అయ్యి 25 ఏళ్లు పూర్తి అయ్యింది. ఇప్పటికి కూడా ఆ సినిమాలోని పాటలన్నీ కూడా జనాల్లో మంచి ఆధరణను దక్కించుకుంటూనే ఉన్నాయి. సినిమా టీవీలో వచ్చిన ప్రతి సారి కూడా జనాలు టీవీలకు అతుక్కు పోతూనే ఉన్నారు. ఇన్నేళ్లు అయినా కూడా సినిమా చాలా కొత్తగానే అనిపిస్తుంది అంటూ నాగార్జున ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. నాగార్జున ఇంటర్వ్యూలో భాగంగా మాట్లాడుతూ ఆ సినిమాలో ఎక్కువ బైక్ రైడింగ్ సన్నివేశాలు ఉన్నాయి. ఆ సన్నివేశాల్లో గంటలకు 80 నుండి 90 కిలో మీటర్ల వేగంతో రైడింగ్ చేయడం జరిగింది. ఇప్పుడు ఆలోచిస్తే నాకే షాకింగ్ గా ఉంది.ఎలాంటి డూప్ లేకుండా నేనే స్వయంగా అంత వేగంతో డ్రైవ్ చేయడం అంటే నాకే ఆశ్చర్యంగా ఉందని నాగార్జున అన్నాడు. ఒక వేళ ఇప్పుడు అడిగితే మాత్రం ఆ సాహసం నేను చేయను. అఖిల్ మరియు చైతూలు చేస్తానన్నా కూడా నేను ఒప్పుకోను. ఇద్దరికి కూడా అంతటి రిస్కీ సన్నివేశాలను చేయవద్దనే సలహా ఇస్తానంటూ నాగార్జున చెప్పుకొచ్చాడు. నిన్నే పెళ్లాడతా సినిమా లోని ప్రతి సన్నివేశం కూడా తనకు ఇంకా చాలా బాగా గుర్తుందని.. షూటింగ్ సమయంలో చాలా సరదాగా గడిచి పోయిందంటూ నాగ్ అప్పటి విషయాలను గుర్తు చేసుకున్నాడు. కృష్ణవంశీ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా లో టబు హీరోయిన్ గా నటించిన విషయం తెల్సిందే.ప్రస్తుతం నాగార్జున ఘోస్ట్ మరియు బంగార్రాజు సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. ఆ రెండు సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్దకు వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. బంగార్రాజు సినిమా సోగ్గాడే చిన్ని నాయనకు కొనసాగింపు అనే వార్తలు వస్తున్నాయి. బంగార్రాజులో నాగ చైతన్య కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెల్సిందే. చైతూకు జోడీగా కృతి శెట్టి హీరోయిన్ గా నటిస్తుండగా రమ్యకృష్ణ బంగార్రాజులో నాగార్జునకు జోడీగా నటిస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. మొత్తానికి నాగ్ రెండు సినిమాలు కూడా మంచి బజ్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్దం అవుతున్నాయి.

# 'తడప్' ట్రైలర్ పై మెగాస్టార్ కామెంట్!

టాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'ఆర్ ఎక్స్ -100' బాలీవుడ్ లో 'తడప్' టైటిల్ తో రీమేక్ అవుతోన్న సంగతి తెలిసిందే. సునీల్ శెట్టి తనయుడు ఆహాన్ శెట్టి ఈ చిత్రంతో కథానాయకుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు. తారా సుతారియా హీరోయిన్ గా నటిస్తోంది. మిలన్ లుథ్రియా దర్శకత్వం వహిస్తున్నారు. టాలీవుడ్ లో బ్లాక్ బస్టర్ అయిన సినిమాకి రీమేక్ కావడంతో బాలీవుడ్ లోనూ అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్లు మంచి బజ్ ని




తీసుకొచ్చాయి. తాజాగా ఈ సినిమా ట్రైలర్ ని బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్ రిలీజ్ చేసారు. ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. యాక్షన్.. రొమాన్స్ లవ్ అంశాలను పీక్స్ లో ఎలివేట్ చేసారు.బాలీవుడ్ స్టైల్లో రొమాన్స్ పాళ్లు ఎక్కువగానే వర్కవుట్ చేసినట్టు కనిపిస్తోంది. కథలో చాలా మార్పులు చేశారని అర్థమవుతోంది. ట్రైలర్ ఆద్యంతం హీరో పాత్రను ఎక్కువగా హైలైట్ చేసారు. హీరో-హీరోయిన్ మధ్య రొమాంటిక్ సన్నివేశాలు గొప్పగానే పండాయి. విజువల్స్ ఎనర్జీతో ఆకట్టుకుంటున్నాయి. ప్రీతమ్ సంగీతం సినిమాకు ప్రధాన అస్సెట్. ఈ సినిమా ట్రైలర్ ఉద్దేశించి బిగ్ బి ఆసక్తికర కామెంట్ ని పోస్ట్ చేశారు. ఆహాన్ నువ్వు ఎదగడం నేను చూసాను. ఈరోజు మొదటి ప్రయత్నం ద్వారా సినీ ప్రపంచానికి నిన్ను పరిచయం చేయడం సంతోషంగా.. గౌరవంగా ఉంది. 'తడప్' చిత్ర యూనిట్ కి శుభాకాంక్షలు అని అన్నారు.ఇక టాలీవుడ్ నుంచి మెగాస్టార్ చిరంజీవి కూడా స్పందించారు. 'రా అండ్ ఇంటెన్స్' ట్రైలర్ అదిరిపోయింది. ఇంప్రెస్సివ్ గా అనిపిస్తుంది. ఆహాన్ శెట్టికి మంచి విజయం దక్కాలి" అని చిరంజీవి ఆకాంక్షించారు. ఆహాన్ కి అటు బాలీవుడ్ నుంచి..ఇటు టాలీవుడ్ నుంచి ఇద్దరు లెజెండరీలు విషెష్ చెప్పడం విశేషం. ఇక సునీల్ శెట్టి ఇటీవల టాలీవుడ్ కోలీవుడ్ లో నటిస్తూ బిజీగా ఉన్న సంగతి తెలిసినదే. బిగ్ బీ చేతుల మీదుగా ట్రైలర్ రిలీజ్ అవ్వడంతో సోషల్ మీడియాలో జోరుగా దూసుకుపోతుంది. ట్రైలర్ కి సోషల్ మీడియా జనాల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. మరి రిలీజ్ తర్వాత ఎలాంటి ఫలితాలు సాధిస్తుందో చూడాలి. డిసెంబర్ 3న ఈ చిత్రం విడుదల కానుంది. 'తడప్' అంటే 'తపన' అని అర్థం.

# భారత్- పాక్‌లు ఫైనల్లో తలపడితే చూడాలనుంది: పాక్ హెడ్‌కోచ్




టీ20 ప్రపంచ కప్2021లో భారత్-పాకిస్తాన్‌ల మధ్య ఫైనల్ జరగాలని కోరుకుంటున్నట్లు పాక్ ప్రధాన కోచ్ సక్లెయిన్ ముస్తాక్ తెలిపాడు. రేపు( అక్టోబర్29) జరగబోయే పాక్- ఆఫ్ఘాన్‌ల మ్యాచ్ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లడిన ముస్తాక్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు."భారత్-పాకిస్తాన్‌ల మధ్య నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు ఇకపై జరగవు. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో భారత్‌పై పాకిస్తాన్ 10 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అయితే మ్యాచ్ అనంతరం కెప్టెన్ విరాట్ కోహ్లి ,మెంటార్ ధోనీ పాకిస్తాన్ ఆటగాళ్లతో సంభాషించడం మనకు కనిపించింది. రెండు జట్లు కలిసి మరిన్ని మ్యాచ్‌లు ఆడితే సత్సంబంధాలు మెరుగుపడి, రెండు దేశాల మధ్య శాంతిని నెలకొల్పడానికి సహాయపడతాయని" ముస్తాక్ అభిప్రాయపడ్డాడు."ఒకవేళ భారత్ ఫైనల్‌కు చేరుకుంటే అది గొప్ప విషయం అని నేను భావిస్తున్నాను. ఫైనల్లో భారత్-పాకిస్థాన్ మరోసారి తలపడాలని నేనూ కోరుకుంటున్నాను. ఇదివరకే ఒకసారి మేము వాళ్లను ఓడించామని కాదు, వారు చాలా బలమైన జట్టుగా ఉన్నారు. అంతేగాక ఈ మెగా టోర్నమెంట్‌లో భారత్ ఫేవరేట్ అని అంతా భావిస్తున్నారు' అని అన్నాడు "గత మ్యాచ్‌లో విరాట్ కోహ్లి, ధోనితో మా ఆటగాళ్లు ప్రవర్తించిన విధానాన్ని మనమంతా చూశాం. మనమందరం మనుషులం. ఒకరినొకరు ప్రేమిస్తాము. ఇది కేవలం ఆట మాత్రమే అనే సందేశాన్ని యావత్ ప్రపంచానికి తెలియజేశారు. ఇటువంటి సందేశాన్ని పంపినందుకు ఆటగాళ్లకు హ్యాట్సాఫ్.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**